## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం




JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 18 ఆదివారం, ఏప్రిల్ 21, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8

## సీఎం రేవంత్‌కు షాక్.. ట్విస్ట్ ఇచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డికి రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ షాకిచ్చారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరబోనని స్పష్టం చేశారు. శనివారం(ఏప్రిల్20) తన క్యాడర్‌తో సమావేశమైన ప్రకాష ్‌గౌడ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరే విషయమై ఈ భేటీలో కార్యకర్తల నుంచి ఆసక్తికర అభిప్రాయాలు వెల్లడ య్యాయి. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లోకి వెళితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని ప్రకాష్‌గౌడ్‌కు పలువురు కార్యకర్తలు సూచిం చారు. దీంతో ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రయత్నాన్ని ప్రకాష్ ‌గౌడ్ విరమించుకున్నారు. కాగా, శుక్రవారం(ఏప్రిల్19) సీఎం రేవం త్‌రెడ్డితో ఆయన నివాసంలో ప్రకాష్‌గౌడ్ భేటీ అయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చేరే విషయం చర్చించేందుకు సీఎంతో ఎమ్మెల్యే భేటీ అయ్యారని ప్రచారం జరిగింది. అయితే కార్యకర్తల నుంచి విభిన్న అభిప్రాయాలు వెల్లడవడంతో పార్టీమార్పు వ్యవహారానికి ప్రకాష్‌గౌడ్ బ్రేక్ వేయాల్సి వచ్చింది. ప్రస్తుతం




చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ కీలకంగా మారడంతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఏ అడుగు వేసినా చర్చనీయాంశమవుతోంది.

## కేజీబీవీలో ఫుడ్ పాయిజన్.. హరీశ్‌రావు ఫైర్



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ ప్రభుత్వ హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ సంఘటనలపై మండిపడ్డారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 'ఎక్స్' వేదికగా డిమాండ్ చేశారు. 'మొన్న భువనగిరి గురుకుల హాస్టల్లో కలుషిత ఆహారం తిని చనిపోయిన ప్రశాంత్ ఉదంతాన్ని మరవక ముందే మరో ఫుడ్ పాయిజన్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం 11 మంది విద్యార్థినులు కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారు. బీఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ గురుకులాల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరికి ఈ ఉదంతాలు అద్దం పడుతున్నాయి. ప్రభుత్వం వెంటనే బాధిత విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని హరీశ్ రావు అన్నారు.



## ఏప్రిల్ 22న టెన్త్ ఫలితాలు

**విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో పరీక్షల ఫలితాలతు ఏప్రిల్ 22న విడుదల కానున్నాయి. విజయవాడలో సోమవారం ఉదయం 11 గంటలకు విద్యాశాఖ ఫలితాలు ప్రకటిం?చనుంది. విద్యా శాఖ కమీషనర్ సురేష్‌కుమార్ ఫలితాలు విడుదల చేస్తారు. ఈ ఏడాది రికార్డుస్థాయిలో 22 రోజుల్లోనే టెన్త్ ఫలితాలను విద్యాశాఖ ప్రకటించనుంది. మార్చ్ 18 నుంచి 30 వరకు టెన్త్ పరీక్షలు జరిగాయి. టెన్త్ పరీక్షలకు మొత్తం 6,16,000 మంది విద్యార్థులు హాజరయ్యారు.**

## ఎమ్మెల్సీ లేదా చైర్మన్ పోస్టులిస్తాం

**లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వండి**
**సీపీఎంకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రతిపాదన**
**కలిసి పనిచేసేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్న తమ్మినేని**
**కానీ భువనగిరి స్థానంలో తమకు మద్దతివ్వాలని వినతి**
**అది కూడా కాంగ్రెస్‌కే ఇవ్వండి.. పదవులిస్తామన్న భట్టి**



హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తే సీపీఎంకి ఎమ్మెల్సీ లేదా కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీనిచ్చారు. ఈ మేరకు భట్టి శు క్రవారం సీపీఎం రాష్ట్ర కార్యాలయానికి వచ్చి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యు లు చెరుపల్లి సీతారా ములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య, జూలకంటి రంగారెడ్డితో భేటీ అయ్యారు. సుమారు 45 నిమిషాలకు పైగా పలు అంశాలపై చర్చించిన మీదట ఎట్టకేలకు పార్లమెంటు ఎన్నికల్లో కలిసి ప్రయాణించాలని ఆ రెండు పార్టీలు అంగీకారానికి వచ్చాయి. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు సంబంధించి పార్టీ ఆదేశాల మేరకు సీపీఎం కార్యాలయానికి వచ్చానని, ఎన్నికల్లో కలిసి ప్రయాణం చేద్దామని కోరానని చెప్పారు. ఇరు పార్టీల పరంగా అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. ఇరు వురి అభిప్రాయాలపై సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడి శనివారం ఓ నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సాధారణ ఎన్నికల్లో కలిసి ప్రయాణించాలని ఇరు పార్టీలు సుహృద్భావ వాతావరణంలో ఓ అంగీకారానికి వచ్చామని అన్నారు.

**భువనగిరి స్థానంలో మద్దతు ఇమ్మన్న సీపీఎం**

భువనగిరి స్థానానికి కాంగ్రెస్ మద్దతు ఇవ్వాలని సీపీఎం నాయ కులు భట్టిని కోరారు. మిగిలిన 16 స్థానాల్లో తాము మద్దతిస్తామని తెలిపారు. అయితే భువనగిరి స్థానంలో కూడా తమకే మద్దతు ఇవ్వాలని భట్టి కోరారు. అందుకు తాము ఎమ్మెల్సీ లేదా చైర్మన్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు.

**భట్టి రావడం హ్యాపీ.. కానీ రేవంత్ అలా మాట్లాడకూడదు: తమ్మినేని**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ పార్టీ కార్యాలయానికి రావడం, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలంటూ కోరడం సంతోషకరమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. ఇది తమ ఆలోచనలకు అనుగుణంగానే ఉందన్నారు. సీట్లు, మద్దతు విషయంలో భట్టితో మాట్లాడామని చెప్పారు. భువనగిరి మినహా మిగతా స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కలిసి చర్చించినపుడు తుది నిర్ణయానికి వస్తామన్నారు. కేరళలో సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడి ఉండాల్సింది కాదని తమ్మినేని వ్యాఖ్యానించారు.



## తెలంగాణలో మూడు రోజులపాటు వర్షాలు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హిమాయత్ నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. హైదరాబాద్‌లో అనేక ప్రాంతాల్లో వర్షం కురియడంతో.. ఎండవేడిమి, ఉక్కపోత నుంచి నగర వాసులకు ఉపశమనం కలిగింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి కారణంగా రాష్ట్రానికి వర్ష సూచన ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో ఒక్కసారిగా మేఘావృతంగా మారింది. రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉంది. నేటి( శనివారం) నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రానికి వర్ష సూచన. వర్షాలు, ఉరుములు మెరుపులు ఈదురుగాలు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉండడంతో రాష్ట్రానికి ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం నల్గొండ రంగారెడ్డి హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్ సంగారెడ్డి మెదక్ మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి నారాయణ పేట జోగులాంబ గద్వాల జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు.

## నేను బచ్చా అయితే.. నా చేతిలో ఓడిపోయిన నిన్ను ఏమనాలి



అనకాపల్లి : ప్రజలకు మంచి చేసి తాను ఒక్కడినే ఎన్నికలకు వస్తుంటే 75 ఏళ్ల వయసులో పది మందిని పోగేసుకుని ఎందుకు వస్తున్నావని చంద్రబాబును సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. సింగిల్‌గా వస్తున్న తనను ఎదుర్కొనేందుకు బాబుకు ఎందుకు భయమో చెప్పాలన్నారు. ఒక్కే ఒక్కడిని ఎదుర్కొనేందుకు నక్కలన్నీ కలిసి వస్తున్నాయన్నారు. తాను బచ్చా అయితే తన చేతిలో చిత్తుచిత్తుగా ఓడిపోయి కేవలం 23 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న నిన్ను ఏమనాలని చంద్రబాబును ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 19వ రోజు అనకాపల్లి జిల్లాలో కొనసాగుతోంది. యాత్రలో భాగంగా శనివారం(ఏప్రిల్20) చింతపాలెం వద్ద జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 అందరూ తన చుట్టూ బాణాలు పట్టుకుని నిలుచున్నారన్నారు. 'ఇంటింటికి జరిగిన మంచిని కొనసాగించాలని పెత్తందార్ల మీద యుద్ధం కొనసాగించడానికి వచ్చిన ప్రజా సైన్యమిది. మూడు వారాల్లో జరగబోతున్న ఈ ఎన్నికలు ఇంటింటి చరిత్రను నిర్ణయించే ఎన్నికలుగా గుర్తుండిపోతాయి. మంచి చేసి మనకు, మోసాలు, కుట్రలతో వచ్చే వారికి మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇది చంద్రబాబు, దత్తపుత్రుడు వాళ్ల వదినమ్మల ఎజెండా. రాష్ట్రాన్ని దోచుకోవడానికి, దోచుకున్నది దాచుకోవడానికి వాళ్లకు అధికారం కావాలట. ఈ మధ్య బాబు జగన్ ఒక బచ్చా అంటున్నాడు. కృష్ణుడిని బచ్చా అనుకున్న కంసుడు, పూతన రాముడిని బచ్చా అనుకున్న మారీచుడు లాంటి వాళ్లు... రామోజీ, రాధాకృష్ణలు. విలన్లకు హీరోలు బచ్చాల్లాగే కనిపిస్తారు' అని సీఎం జగన్ అన్నారు.

## కేజీఎఫ్-3ని చూడాలంటే సర్వేపల్లికి రావాలి: చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు ఇవాళ నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.... ఈ ఎండల కారణంగా కలుగుతున్న మంట కంటే, ఈ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న మంటే ఎక్కువగా ఉందని అన్నారు. ఎండల బాదుడు కంటే వైసీపీ ప్రభుత్వ బాదుడే ఎక్కువగా ఉందని ఈ సభను చూస్తే అర్థమవుతోందని, రాజకీయ వేడి ముందు వేసవి వేడి కొట్టుకుపోతుందని పేర్కొన్నారు. ఈ అగ్నిలో మే 13న వైసీపీ మసైపోతుందని వ్యాఖ్యానించారు. "ఈ ముఖ్య మంత్రికి ఒళ్లంతా అహంకారం. ఎక్కడికక్కడ దోచుకోవడం తప్ప ఇంకేమీ తెలియదు. ఇలాంటి ముఖ్య మంత్రిని ఇంటికి పంపించాలి. ఇందాక సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కొన్ని విషయాలు చెప్పారు. నేను ఎప్పుడో కేజీఎఫ్-1, కేజీఎఫ్-2 అని విన్నాను. ఎందుకంటే, నా నియోజకవర్గం కుప్పం పక్కనే కేజీఎఫ్ ఉంటుంది. కుప్పంలో కూడా గోల్డ్ మైన్స్ ఉన్నాయి. కానీ కేజీఎఫ్-1, కేజీఎఫ్-2 చూడాలంటే కోలార్ వెళ్లాలి... కేజీఎఫ్-3 చూడాలంటే సర్వేపల్లికి రావాలి. కేజీఎఫ్



అంటే కాకాణి గోవర్ధన్ ఫీల్డ్స్. కాకాణీ... కేజీఎఫ్ ను సృష్టించుకున్నావు... అందులోనే నిన్ను పాతిపెడతా! అక్రమంగా క్వార్ట్జ్ తవ్వకాలు, సిలికా తవ్వకాలు, గ్రావెల్ తవ్వకాలు... ఈ గూడూరు ప్రాంతంలో ఒక్క సిలికా ద్వారానే రూ.4,500 కోట్లు దోపిడీ జరిగింది. లీజుదారులను తరిమేసి టన్నుకు రూ.1400 వసూలు చేస్తున్నారు. క్వార్ట్జ్ లోనూ దాదాపుగా రూ.4 వేల కోట్లు దోచేశారంటే వీళ్లను ఏమనాలి?" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

## కొండగట్టు కి పాదయాత్ర గా పవన్ కళ్యాణ్ అభిమాని

జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 20: రిపోర్టర్ పల్లె సతీష్ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం లో భారీ మెజార్టీతో గెలుపొంది అసెంబ్లీ లో అడుగు పెట్టాలని కోరుకుంటూ హుజూరాబాద్ నుండి పవన్ కళ్యాణ్ అభిమాని సంతోష్ కొండగట్టు కి పాదయాత్ర చేస్తున్నారు.. జనసేన టీడీపీ బీజేపీ పొత్తు గెలిచి ఆంధ్రప్రదేశ్ లో ప్రజా ప్రభుత్వం స్థాపించాలని ఆ శ్రీ ఆంజనేయ స్వామిని కోరుకుంటూ 21 రోజులు హనుమాన్ ఉపవాస దీక్షలు చేపట్టి హుజురాబాద్ నియోజకవర్గం నుంచి కొండగట్టుకి పాదయాత్ర చేయడం జరుగుతుంది అని సంతోష్ కుమార్ తెలిపారు..





## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

దామరచర్ల మండలం.ఏప్రిల్ 20.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలోని లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో మండల కేంద్రానికి చెందిన పాతులోతు శ్రీను నాయక్,లలిత వారి కుమార్తె కుమారుడు నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు,మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మొహమ్మద్ సద్దాం,కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజర్ సయ్యద్ ఖాదర్,సోషల్ మీడియ మండల కోఆర్డినేటర్ శివ చరణ్,బైరం గోపి,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏడుపాయల వన దుర్గమ్మ సాక్షిగా రైతు రుణమాఫీ చేస్తా సీఎం రేవంత్ రెడ్డి

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 20, (మెదక్) పాపన్నపేట మెదక్ రాందాస్ చౌరస్తాలో నిర్వహించిన భారీ బహిరంగ ర్యాలీలో నీలం మధు నామినేషన్ ప్రక్రియ ప్రారంభం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ రైతులను మోసం చేసిందని ఆయన అన్నారు కాంగ్రెస్ హయాంలో 400 రూపాయలకే సిలిండర్ ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్యశ్రీ రైతులకు రుణమాఫీ వంటి సౌకర్యాలను కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన తెలిపారు అదేవిధంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో మధును గెలిపిస్తే గనక మెదక్ అభివృద్ధి దశగా నడుస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ, జగ్గారెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు ఈ సమావేశానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు సీఎం నోటి వెంట ఏడుపాయల వన దుర్గమ్మ సాక్షిగా రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని ఆయన తెలిపారు

## కొత్తగట్టు గ్రామం లో అనుమతులు లేకుండా మట్టి మాఫియా నిద్రిస్తున్న ప్రభుత్వ అధికారులు



జన సముద్రం న్యూస్ కరీంనగర్ ఏప్రిల్20:రిపోర్టర్ పల్లె సతీష్ కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో గల పెద్దగుట్ట వెనుక భాగంలో అనుమతులు లేకుండా గత నాలుగు రోజుల నుండి గుట్ట సరిహద్దు భాగంలో ఉన్న మట్టిని ఉదయము 6 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు తరలిస్తున్నారు పట్టించుకోని అధికారులు. అంతేకాకుండా మైనర్ యువకులు లారీ డిప్పర్లు అతివేగంతో నడపడంతో వెన్నంపల్లి కొత్తగట్టు రహదారి వెంబడి వెళ్లే పాఠశాల విద్యార్థులు ,రైతులు భయాందోళనకు గురవుతున్నారు.



## ధర్మపురి లో ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు

ధర్మపురి జన సముద్రం న్యూస్:జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో శనివారం రోజున తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల రామకిష్టయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఉప్పుల రామకిష్టయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధిలో భాగస్వామి అయ్యారని ఆయన చేసిన సేవలు వెలకట్టలేవని కొనియాడారుఈ కార్యక్రమంలో డాక్టర్ ఉప్పుల రామకిష్టయ్య తో పాటు శ్రీనివాస్ , గుండారపురాజశేఖర్,కొస్నా ప్రభాకర్ రెడ్డి, నస్పూరి కిషన్దూడ గంగారాం,తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ అంటేనే గ్యారెంటీ గ్యారెంటీ అంటేనే కాంగ్రెస్

ఎల్కతుర్తి ఏప్రిల్ 20 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగినటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద జరిగినటువంటి బి.ఆర్.ఎస్ రోడ్ షో కార్యక్రమంలో బోయిని పల్లి వినోద్ కుమార్ మాట్లాడినటువంటి మాటలలో కరీంనగర్ నేనే అభివృద్ధి చేశాను అనడం మాట్లాడడం విడ్డూరంగా హాస్యాస్పదంగా ఉందని గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రణాళిక చైర్మన్ గా ఉండి కరీంనగర్ పార్లమెంటుకు ఎన్నో నిధులు వచ్చే విధంగా కృషి చేసినారు ఐదు సంవత్సరాల కాలం పాటు ఎంపీగా ఉండి ఎన్ని నిధులు తెచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రవేశ పెట్టినటువంటి ఆరు గ్యారెంటీలను అధికారం చేపట్టిన 10 రోజుల వ్యవధిలోనే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణంకు శ్రీకారం చుట్టాము వీటివలన మహిళలు హర్ష వ్యక్తం చేస్తున్నప్పటికీ ఆర్టీసీ పైన బురద చెల్లె ప్రయత్నం బిఆర్ఎస్ పార్టీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వము మహాలక్ష్మి స్కీం కింద ఒక వెయ్యి 125 కోట్ల రూపాయలను చెల్లించింది గృహ జ్యోతి కింద 200 యూనిట్లు ప్రతి కుటుంబానికి చెల్లిస్తున్న మాట నిలబెట్టుకొని ఇచ్చిన మాట ప్రకారం గా 200 కోట్ల రూపాయలను ప్రజల పక్షాన ప్రభుత్వం చెల్లించింది మూడో గ్యారెంటీగా రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద గత ప్రభుత్వంలో ఎన్నో ఆంక్షలున్నప్పటికీ పది లక్షల రూపాయలతో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం ఇవ్వాలని సంకల్పంతో ప్రభుత్వం ఏర్పడిన కాడి నుంచి ఇప్పటివరకు 1089 కోట్ల రూపాయలు చెల్లించింది అదేవిధంగా వంట గ్యాస్ 500 రూపాయలకే చెల్లి ఇస్తామన్న మాటకు ప్రకారంగా ఎల్ పి జి గ్యాస్ వినియోగించుకున్న వినియోగదారులకు ఇప్పటివరకు 89 కోట్ల రూపాయలు చెల్లించింది ప్రభుత్వ ఉద్యోగులకు గత ప్రభుత్వంలో మూడు నాలుగు నెలల నుండి కూడా జీతాలు ఇవ్వకుండా నాన్నవస్తులు పెట్టింది కానీ కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటివరకు 22,328 కోట్ల రూపాయలు చెల్లించింది.. ప్రభుత్వం ఏర్పడి ఐదు గ్యారెంటీలు అమలు చేస్తున్నప్పటికీ వాటిని చూసి జీర్ణించుకోలేక వర్షాలు లేక ఎండిపోతున్నటువంటి పొలాలలో ఫోటోలకు ఫోజులిచ్చి రైతులకు న్యాయం చేస్తా ఉన్నాం అనే విధంగా డబ్బా కొట్టుకోవడం కాకుండా గత ప్రభుత్వంలో కూడా ఎండి పొలాలకు ఇంత చెల్లించిందో వాటిపైన కూడా ప్రసంగిస్తే బాగుంటుంది బహిరంగ సభలలో లెక్కలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రభాకర్ గౌడ్ ఏం చేశారో బండి సంజయ్ ఏం చేశారో మీరు ఏం చేశారో బహిరంగ చర్చకు సిద్ధమంటే వాటికి స్పందన లేకుండా పొంతన లేని సమాధానాలు చెపుతూ ప్రజల నుంచి మల్ల ఓట్లు దండుకొని చూద్దామంటే ఓట్లు వేసే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు.. అనంతరం పిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ విద్యార్థి నాయకుడిగా ఉండి తెలంగాణ ఉద్యమంలో పోరాడి కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి సొంత కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం చేసి పెప్పర్స్ స్ప్రే దాడి గురై తెలంగాణ



సాధించుకున్న వ్యక్తి కాబట్టే హుస్నాబాద్ ప్రజలు గుండెల్లో పెట్టుకొని గెలిపించుకున్నారు.. కరీంనగర్ లో చల్లని రూపాయి హుస్నాబాద్ లో చెల్లుతుందని అంటే చెల్లి చూపించారు.. మరి బోయిన్ పల్లి స్వస్థలం హనుమకొండ కేవలం రాజకీయ లబ్ధి కోసం మాత్రమే కరీంనగర్ పార్లమెంటును వాడుకుంటున్నారు అభివృద్ధి చేయడంలో మాత్రము వెనుకంజలో ఉన్నారు అని మానుకొండూరు మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ మాట్లాడినట్టు మాటలను ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకుని మాట్లాడాలని మొదటగా తాను ఎంత ఎత్తు ఉన్నాడో కొలుచుకున్న తర్వాతే పొన్నం ప్రభాకర్ గౌడ్ యొక్క ఎత్తను ప్రశ్నించాలని ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేసినప్పుడు రసమయి బాలకిషన్ మీ ఆస్తులు ఎంత ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచిన తర్వాత ఆస్తులు ఎంత ?ఎక్కడి నుంచి సంపాదించారు ఇంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చాయి ఫామ్ లు ఎక్కడివి మీకు ఇంత ఆస్తులు ప్రజల యొక్క అవసరాలు తీర్చాల్సింది పోయి ని యొక్క ఫామ్ హౌస్కే కు ఎస్ ఆర్ ఎస్ పి కాలువను తవ్వించుకొని స్వలాభం పొందుతున్న వ్యక్తి నువ్వు అలాంటి స్వలాభాల కోసము అక్రమ సంపాదన సంపాదించిన నువ్వు ఇంకోసారి రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను నోటికి వచ్చినట్లు మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని మానకొండూరు ప్రజలు చీకొట్టిన కూడా మి బుద్ధి ఇంకా మారలేదని అన్నారు... మాట్లాడే ముందు ఒళ్ళు జాగ్రత్త పెట్టుకుని మాట్లాడాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ బొల్లెపోగు డాక్టర్ రమేష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రత్నాకర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ హుస్నాబాద్ నియోజకవర్గ సీనియర్ యూత్ నాయకులు అంబాల శ్రీకాంత్ (బక్కి) తదితరులు పాల్గొన్నారు...

# ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీ తో గెలిపించాలి

### బిఆర్ఎస్ పార్టీ కి... బిజెపికి డిపాజిట్ గల్లంతే

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 20 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో పత్రిక విలేకరుల సమావేశంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ మాట్లాడుతూ.....భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని తుంగతుర్తి నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గంలో గడిచిన వందరోజుల్లో సుమారు 150 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. మే 21న భువనగిరిలో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ వేస్తున్నందున ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా మంత్రి రోడ్లు భవన శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి ఇంచార్జ్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, శంకర్ నాయక్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, తో పాటు పలువురు జిల్లా నాయకులు హాజరవుతున్నారని, సకాలంలో నాయకులు కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



భువనగిరి గడ్డ పోరుగడ్డ ఉద్యమాల కిల.. ఎగిరేది కాంగ్రెస్ జెండా అని అన్నారు.ఈ కార్యక్రమంలో... జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకుర్తి రాజయ్య, రాములు, దొంగరి గోవర్ధన్, పసుల అశోక్ యాదవ్, కొండరాజు గంగరాజు యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు సుమతి, పులి సత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలో మెరిసిన వెంపటి ప్రభుత్వ పాఠశాల ఆణిముత్యాలు

### విద్యార్థుల ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 20 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో కేంద్ర ప్రాథమిక పాఠశాలలు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరం గాను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11 నిర్వహించగా ప్రవేశ పరీక్ష ఫలితాలు శుక్రవారం గురుకులాల సొసైటీ విడుదల విడుదల చేయగా మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల నుండి 18 మంది విద్యార్థులలో 13 మంది బాలికలు 05 బాలురు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట రామ నర్సమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మా పాఠశాల నుండి అత్యధికంగా విద్యార్థులు గురుకులాలకు ఎంపిక కావడం సంతోష దాయకమని అన్నారు. మా పాఠశాలకు వివిధ గ్రామాల నుండి వచ్చి విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న విద్యార్థులకు గురుకులాల్లో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడంతో నేడు విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం భీవనపల్లి శ్రీనివాస్,పాలకుర్తి ఎల్లయ్య,పాలకూరి జ్యోతి,మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, రమాదేవి, మంజుల లు అభినందలు తెలిపారు.

### ఒకే పాఠశాల నుండి 18 మంది విద్యార్థులు ఎంపిక కావడం సంతోషకరం

### ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ జిల్లా నాయకులు కొండగడుపుల ఎల్లయ్య



గ్రామీణ ప్రాంతంలో విద్యనభ్యసిస్తూ గురుకుల ప్రవేశ పరీక్షల ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ సూర్యాపేట జిల్లా నాయకులు కొండగడుపుల ఎల్లయ్య అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో పోటీ పరీక్షల్లో రాణించుటకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని తల్లిదండ్రులకు తరపున విజ్ఞప్తి చేశారు.



## ఎంపీ ఎన్నికల హెూరు - ఎంపీ అభ్యర్థుల ప్రచారాల జోరు?

### మెదక్ నియోజకవర్గంలో రచ్చకెక్కుతున్న రాజకీయాలు విస్తృత ప్రచారాలు

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 19, (పాపన్నపేట ) మెదక్ నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థుల ప్రచారాలు నువ్వా నేనా అనే నేపథ్యంలో కొనసాగుతున్నాయి నియోజకవర్గంలో త్రిముఖ పోటీకి సిద్ధంగా ఉన్న ఎంపీ అభ్యర్థులు సై అంటే సైఅని ఎన్నికల వాతావరణం జోరుగా కోన సాగుతున్న నేపథ్యంలోమెదక్ నియోజకవర్గం లో ఏదేమైనప్పటికీ ఎన్నికల వాతావరణం జోరుగా కొనసాగుతున్నాయి ఎన్నికల ప్రచార రాతాలు మండలంలో తాము అంటే తాము చేసిన సేవలు ఓటర్లు ను ఆకర్షించే విధంగా చేస్తున్నారు ఏదైనాప్పటికీ ప్రజల్లో మాత్రం మెదక్ నియోజకవర్గం మాత్రం చర్చ అంశం గనీయగా మారింది చూడాలి మరి మెదక్ నియోజకవర్గంలో ఏ జెండా ఎవరిదో అనే సందేహాలు ఓటర్లు లో నెలకొన్నాయి, ప్రస్తుతం బీజేపీ నుండి. రఘునందన్, కాంగ్రెస్ నుండి, నీలం మధు, బి ఆర్ఎస్ నుండి మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి బరిలో వున్నారు.



## జన్నారం లో ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు

జన్నారం జన సముద్రం న్యూస్: మంచిర్యాల జిల్లాజన్నారం మండల కేంద్రంలో శనివారం రోజున తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పులిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పులిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఆయన చేసిన సేవలు వెలకట్టలేవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పుల విజయ్, గొల్లపల్లి ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షులు,ముచ్చంపల్లి నవీన్ మండల యూత్ అధ్యక్షులు, సభ్యులు బండారు రాయలింగు, కట్ట నాగరాజు, నారోజు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాదులో జరుగు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సర్వసభ్య సమావేశానికి బయలుదేరిన సేవాదళ్ నాయకులు

20.04.2024 జనసముద్రం న్యూస్. హైదరాబాద్ గాంధీభవన్లో జరుగు మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో అసెంబ్లీ, బ్లాక్ స్థాయిలో, మండల స్థాయిలో, బూత్ స్థాయిలో, డివిజన్ స్థాయిలో, సేవాదళ్ యొక్క పాత్ర గురించి చర్చించి, ప్రజలలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ యొక్క ఐదు న్యాయ పత్ర మేనిఫెస్టోను, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆరు గ్యారెంటీల అమలు విషయమై చర్చించి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ సమావేశానికి బయలుదేరిన అశ్వరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు బయలుదేరిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ కోదుమూరిదయాకర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కేశబోయిన నరసింహారావు, కొదుమూరి కోటేశ్వరరావు, అశ్వరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు శ్రీ బండారు మహేష్ నియోజవర్గ ఏ, బి, బ్లాక్ అధ్యక్షులు చాపలమడుగు లక్ష్మణ్, కుంజే.వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షులు పటాన్ ఇమ్రాన్ ఖాన్, చంద్రుగొండ మండల అధ్యక్షులు బుంగ శ్రీనివాస్, అశ్వరావుపేట మండల అధ్యక్షులు తమ్మిశెట్టి పోసి, చంద్రుగొండ మండల కాంగ్రెస్ నాయకులు చాపలమడుగు మనోహర్, కుక్కముడి లక్ష్మణ్ తదితరులు

## గురుకుల ఫలితాల్లో సత్తా చాటిన జన్నారం విద్యార్థులు



జన్నారం జనసముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కామన్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రన్స్ పరీక్ష (2023-24) ఫలితాల్లో 6గురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానో పాధ్యాయులు సీమల శ్రీనివాస్, తెలియజేశారు ఐదవ తరగతిలో ప్రవేశానికి ఎంపిక కాబడిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయుడు షఫీక్, కాంప్లెక్స్ హెడమాస్టర్ రాజన్న, విజయకుమార్, సి ఆర్ పి శేఖర్ అభినందించారు ఎంపికైన విద్యార్థుల వివరాలు ,కామెర హరిప్రియ,జునుగురు సంజన,తోకల హరిప్రియ ,దుర్గం వైష్ణవి, జాడి దీక్షశ్రీ , మొదంపల్లి చందు ఎంపికయ్యారని ప్రధానో పాధ్యాయులు తెలియజేశారు.



## పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి నీలం మధు, సీఎం రేవంత్ రెడ్డి

జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 20, (మెదక్ ) పేదల కష్టాలు తెలిసిన బడుగు బలహీన వర్గాలకు చెందిన నీలం మదునే మెదక్ ఎంపీగా గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు, బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మల్లన్న సాగర్ భూముల కోసం మహిళలను పోలీసులతో కొట్టించిన దుర్మార్గుడని అన్నారు గత పది ఏళ్లుగా కేంద్రంలో ఉన్న బిజెపి మెదక్ చేసింది ఏమీ లేదు అని ఇప్పుడు గెలిపించిన ఏం చేయబోరన్నారు అందుకే కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించాలని సీఎం కోరారు



## దొంగతనాలకు పాల్పడిన ముఠా అరెస్ట్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి జిల్లా నిద్రిస్తున్న మహిళలే లక్ష్యంగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు.ప్రధాన నిందితుడు పొట్టేటి మరియా దాస్,కర్నె లక్ష్మీ, పొట్టేటి శాంతయ్య,బాణాల రాజేష్ ల నుండి 41 తులాల బంగారం,రెండు కిలోల వెండి,బజాజ్ సిటి 100 మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 30,40,000/- ఉంటుందని అంచనా.నిందితులను రిమాండ్ కు తరలించినట్లు భువనగిరిలో సిపి తరుణ్ జోషి తెలిపారు.



## భువనగిరి పార్లమెంట్ బిజెపి "బీ"ఫారం అందుకున్న బూర నర్సయ్య గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంట్ స్థానానికి బిజెపి ఎంపి అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి చేతుల మీదుగా "బీ" ఫారం అందుకున్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ లో బిజెపి భారీ మెజార్టీతో గెలిచి భువనగిరి ఖిల్లాపై కాషాయ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాపోలు నరసింహ దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

### ఎమ్మెల్యే మందుల శామ్యూల్

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 20, జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు తండ్రి రాపోలు నరసింహ దశదినకర్మ తుంగతుర్తి లో సిరి ఫంక్షన్ హాల్ లో హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ,శాసనసభ్యులు మందుల సామేలు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం,సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణనారెడ్డి, తిరుమల ప్రగడ రాహుల్, గుడిపాటి నరసయ్య, ఇటిక్యాల చిరంజీవి, మహిళా ప్రతినిధి బాలలక్ష్మి దొంగరి గోవర్ధన్ అవిల మల్లు యాదవ్, ఓరిగంటి సత్యనారాయణ, నగేల్లి అరుణ్, పెండెం ఉప్పుల రాంబాబు రామ్మూర్తి, రేటినేని శ్రీనివాస్ కొండ రాజు, పెద్ద బోయిన అజయ్ కుమార్, భూక్య మధు నాయక్, వెంకన్న నాయక్, రామ్ మడుగు నవీన్ , మాచర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు



## వెన్నం సుజాత భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 20 డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి ,మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ,ఎమ్మెల్యే మురళి నాయక్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి శంకర్ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామానికి చెందిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి వదిన వెన్నం సుజాత అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ ,డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి ,ఎమ్మెల్యే మురళి నాయక్ ,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక సాయి శంకర్ వారి భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారితో పాటు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న యాదవ్,డోర్నకల్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ జూలకంటి సీతారాం రెడ్డి,జిల్లా నాయకులు హెచ్ వెంకటేశ్వర్లు,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట ఎంకన్న,సీనియర్ నాయకులు ఎండి హరుణ్,గుజ్జునూరి బాబు,సూర్య నాయక్,యూత్ కాంగ్రెస్ నాయకులు వంశీ నాయక్,షేక్ రియాజ్ అన్సారీ,రమేష్ నాయక్,వెంకటేష్,శోభన్ బాబు ఉన్నారు.



## జిల్లాలో ప్రజారోగ్య కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్.20మహబూబాబాద్ జిల్లాలో ప్రజారోగ్య కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు.శనివారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయ్ అధ్యక్షతన రాష్ట్ర ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్యశాఖలోని ప్రోగ్రాం అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పైన మహబూబాబాద్ జిల్లాని అన్ని ఆరోగ్య కార్య క్రమాలలో ముందు వరుసలో ఉంచాలని, ట్రైబల్ ఆరోగ్య కేంద్రాలలో సికెల్ సెల్ ఎనీమియా కేసులను నమోదు చేయాలని, కీటక నియంత్రణ వ్యాధుల అదుపుకు ప్రజల లో అవగాహన కార్యమాలు చేపట్టాలని, ఫోకల్ స్ప్రే కార్యక్రమం మరియు డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం లో వెనుక బడిన ఆరోగ్య కేంద్రాల ను గుర్తించి 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయి ఉద్యోగులకు ఇవ్వ వలసిన శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని, జాతీయ టీ బి కార్యక్రమంలో డీ బి టీ పూర్తి చేయాలని అన్నారు. క్లినికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, హెూమియో ఆయుర్వేద సిద్ద యోగ ఫిజియోథెరపీ క్లినిక్లను విధిగా రిజిస్టర్ చేయాలని, చేయించుకొని వారిని గుర్తించి వెంటనే రిజిష్టర్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ సమీక్ష సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య



శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ప్రోగ్రాం అదికారులు, డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళీధర్, డాక్టర్ సుదీర్ రెడ్డి, డాక్టర్ బిందుశ్రీ, డాక్టర్ విజయ్,డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ రవీందర్ రావు, ఇన్చార్జి డీ పీ హెచ్ ఏనుఓ మంగమ్మ, ఎన్ హెచ్ ఎం డి పి ఓ రుక్మొద్దీన్, వసంత, పురుషోత్తం పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

### విద్యుత్ ను పొదుపుగా ఉపయోగించుకోవాలి

### విద్యుత్ వినియోగం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలి

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ప్రతినిధిజనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20 విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సును బయ్యారం మండల కేంద్రంలో స్థానిక ఏకలవ్య మోడల్ స్కూల్ నామాలపాడులో నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా విద్యుత్ శాఖ సూపర్ డెంట్ ఇంజనీర్ జె నరేష్ మాట్లాడుతూ గతంలో మండల కేంద్రంలో జరిగిన విద్యుత్ ప్రమాదాలకు గల కారణాలను వివరిస్తూ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఎల్ఈడి డిజిటల్ స్క్రీన్ పై ప్రజెంటేషన్ రూపంలో తెలియజేశారు. తద్వారా విద్యార్థులను తమ తల్లిదండ్రులకు, బంధుమిత్రులకు మరియు తోటి వారికి విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు. అలాగే విద్యుత్తును పొదుపుగా వినియోగించాలని, విద్యుత్ వినియోగం పట్ల తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా



వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రవి బాబు, వైస్ ప్రిన్సిపాల్ గీత, విద్యుత్ మండల అధికారులు ఎస్.ఏ.వో సంతోష్, డి.ఈ లు శ్రీకాంత్ , విజయ్, మధుసూదన్, సునీత దేవి, ఏ డి ఈ ఇందిరా, తదితరులు పాల్గొన్నారు



## బంధం శ్రీనివాసరావును పరామర్శించిన ఎమ్మెల్సీ తాత మధు

### జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

### మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 20 :- మండల పరిధిలోని ముష్టికుంట గ్రామానికి చెందిన మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ , బోనకల్లు మండలం బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బంధం శ్రీనివాస్ రావు సతీమని బంధం విజయ(55) ఆకాలంగా మృతి చెందడంతో వారి భౌతిక కాయానికి పూల మాల వేసి, నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాత మధు సుధన్ , జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు లు ముష్టికుంట గ్రామానికి వచ్చి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళు లర్పించిన వారిలో ఆ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, కార్యదర్శి నాగేశ్వరరావు, వేమూరి ప్రసాద్, పార ప్రసాదు, గద్దల వెంకటేశ్వర్లు, ఎస్.కె హుస్సేన్, వేమూరి ప్రసాద్, పార ప్రసాదు, గద్దల వెంకటేశ్వర్లు, మొండితోక జయాకర్ , మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు , మధిర మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు , మధిర టౌన్ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వర రావు , మాజీ ఎంపీటీసీ ఇటికాల శ్రీను పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే నా బలం నా బలగం

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి (ఏప్రిల్ 20): బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే నా బలగం..నా బలం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ళ లోక్ సభ ఎన్నికల సందర్భంగా తుక్కుగూడ మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తలసమావేశంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...పార్టీ అధికారంలో లేకున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సైనికుల వలె పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు కొంత మంది నాయకులు పార్టీ వీడిన చెక్కు చెదరని క్యాడర్ తో అహర్నిశలు కష్టపడాలని ఏ పార్టీకి లేనంత మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ ఉన్నారని,కార్యకర్తలే నా బలగం..నా బల , మీకు ఏ ఆపదొచ్చినా ఏ అర్ధరాత్రి అపరాత్రి అయిన నాకు ఫోన్ చేసినా మెసేజ్ చేసినా మీకు స్పందిస్తానని క్యాడర్ కి ధైర్యం చెప్పారు.చేవెళ్ళ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు జై లక్ష్మయ్య యాదవ్, కౌన్సిలర్లు బాదవత్ రవి నాయక్, రెడ్డిగళ్ళ సుమన్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, యూత్ అధ్యక్షులు సామెల్ రాజ్,నాయకులు నరసింహారెడ్డి, బాట సురేష్, బేగరి సురేష్, బుచ్చిరెడ్డి, రెడ్డిగల రత్నం,నరసింహ, వీరేశం, శ్రీలత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని కలిసిన యాదవ సంఘం నాయకులు

దామరచర్ల మండలం.ఏప్రిల్ 20.(జనసముద్రం న్యూస్): దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని దామరచర్ల మండల కేంద్రంలోని యాదవ సంఘం పాలకవర్గం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ యాదవుల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీ అభ్యర్థిని కోరినట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో యాదవ సంఘం సర్పంచ్ పగిడి జీడయ్య యాదవ్,ఉపసర్పంచ్ నన్నే బోయిన రాజు,కార్యదర్శి కానసాని సోమయ్య,డైరెక్టర్లు కుర్ర శివయ్య,కానసాని రామయ్య,పెద్ద గొల్ల కుర్ర వెంకన్న,సీనియర్ నాయకులు ముడుసు సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా అంతరాష్ట్ర చెక్ పోస్టు తనిఖీ చేసిన ఆర్డీవో ఏ ఈ ఆర్ వో గుంటుపల్లి గణేష్

బోనకల్ మధిర నియోజకవర్గం ఖమ్మం జిల్లా జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 20 :- తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన వత్సవాయి బోనకల్ గ్రామాల మధ్య బిబిసి బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను శనివారం గుంటుపల్లి గణేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ వద్ద ప్రతిరోజు తనిఖీ చేస్తున్న వాహనాల నంబర్స్ నమోదు రిజిస్టర్ ను ఆయన పరిశీలించారు. రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం కావడంతో ఇరువైపుల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించిన విధంగా అంతరాష్ట్ర చెక్పోస్ట్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. వాహనాలలో అక్రమంగా నగదు, బంగారం అనుమతి లేకుండా ఏ విలువైన వస్తువు తీసుకెళ్లిన సీజ్ చేయాలని ఆదేశించారు. ఏ వాహనాన్ని తనిఖీ చేయకుండా వదల వద్దని ఆదేశించారు. ఎన్నికల సమీపిస్తుండటంతో వాహనాలలో నగదు రవాణా జరిగే ప్రమాదం ఉందని చెక్ పోస్ట్ సిబ్బంది 24 గంటలపాటు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గోగులోతు లక్ష్మణ్, ఏఈ, చెక్ పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దేశ భవిష్యత్తుకు మన మోడీ గ్యారెంటీ

ఏప్రిల్ 20( జనసముద్రం న్యూస్ చింతపల్లి మండలం) పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగాచింతపల్లి మండలంలోని 50వ బూత్ గాసిరాం తండా బూత్ అధ్యక్షులు యుగంధర్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూతు కోఆర్డినేటర్ బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు మాట ఇచ్చారంటే గ్యారెంటీగా అమలు అయ్యే మాట...రైతు సంక్షేమానికి మోడీ సంకల్పం భారత్ ను ఫుడ్ ప్రాసెసింగ్ చేయనున్నారు దీనివల్ల రైతులకు లాభాలు యువతకు ఉపాధి కలుగును పీఎం కిసాన్ సంబంధించిన ఆర్థిక సాయం కొనసాగుతుంది ప్రధాన పంటలకు మద్దతు ధరలు పెంపు ప్రకృతి అనుకూల సేంద్రియ సాగు కు ప్రోత్సాహానికి జాతీయ మిషన్,వ్యవసాయ అవసరాల కోసం స్వదేశీ ఉపగ్రహం మహిళ సాధికారతకు మన మోడీ గ్యారెంటీలి 10 కోట్ల మంది మహిళలకు వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ మూడు కోట్ల మంది మహిళలను లక్ష అధికారులు చేసే ప్రాణాలిక మహిళల పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం పైప్ లైన్ ద్వారా ఇంటింటికి వంట గ్యాస్ మరో ఐదు సంవత్సరాలు నిరుపేదల కోసం రేషన్ బియ్యం ను కూడా ఉచితంగా అందించనున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో బాధియ సంతోష్ ,దేవ్ సింగ్ ,శశి, తరుణ్ ,జగన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

దామరచర్ల మండలం.ఏప్రిల్ 20.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని బొత్తలపాలెం గ్రామ సెంటర్లో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొనడం జరిగినది,ఇట్టి సమయంలో అటుగా వెళుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రమాదాన్ని గమనించి కారు ఆపి ఆంబులెన్స్ ని పిలిపించి క్షతగాత్రులను దగ్గర ఉండి అంబులెన్స్ లో ఎక్కించి హాస్పిటల్ కి పంపించారు,అనంతరం స్థానికులతో మాట్లాడి వారి కుటుంబ సభ్యులకు ప్రమాద సంఘటన తెలియపరచి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి సమాచారం ఇవ్వమని అన్నారు.

# రోడ్ షో నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### ఎమ్మెల్యే కుంభం ఆధ్వర్యంలో బీబీనగర్ మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతు ఇవ్వాలి:మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:-పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం రోజున భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,రోడ్లు భవనాల మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి విచ్చేస్తున్నారని బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 4.00 గంటలకు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతుగా ఎనుముల రేవంత్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్ షో నిర్వహించనున్నారు.కావున భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బీబీనగర్ మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరై చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కు బిగ్ షాక్

### - కెఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి ( ఏప్రిల్20): బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని కేఎల్ఆర్ క్యాంప్ ఆఫీస్ లో మహేశ్వరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.టిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది చేరిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది . కాంగ్రెస్ పార్టీలో చేరిన టింగిరి కరి మక్కాజి, ఏపూరి రాజు, గోల్కొండ సర్వయ్య కౌకుంట్ల శ్రీనివాస్ అల్లే సత్యనారాయణ కూన వెంకటేష్ అల్లే శివరాజ్ అల్లే బాలేష్ కడమోని ఆనందం



గుర్రం బాలయ్య ,అల్లే ఈశ్వర్ అల్లే లింగం ,వద్ది వెంకటేష్ టింగిరి కరి ప్రశాంత్ తదితరులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ కూన యాదయ్య వత్తుల రఘుపతి బంగారు గల్లా లాజర్ అల్లే కుమార్ గద గూటి జంగయ్య ఏపూరి నర్సింహ్మా సీనియర్ నాయకులు పాల్గొన్నారు



## పాద చారులకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణి

### చిలుకూరి వెంకటేశ్వర్లు వివాహ వార్షోత్సవం సందర్భంగా పంపిణీ

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:20 లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర సభ్యులు చిలుకూరి వెంకటేశ్వర్లు-పద్మ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్బంగా వారిని మిత్ర అధ్యక్షులు, కార్యదర్శి, జోనల్ చైర్మన్ లయన్ అంకం చంద్రమౌళి, లయన్ కూరెళ్ల కృష్ణా చారీ, లయన్ చెరిపల్లి జయలక్ష్మి, లయన్ చెరిపల్లి యల్లయ్య తదితరులు శాలువతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం దంపతులు పాద చారులకు, హాజరైన వారికి సుమారు 200 వందల మందికి చల్లని మజ్జిగ ప్యాకెట్స్ అందజేసినారు. ఈ సందర్బంగా దాత చిలుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాకు ఈ అవకాశం కల్పించిన లయన్స్ మిత్ర కార్యవర్గంనకు కృతజ్ఞతలు తెలియజేసినారు. లయన్స్ అందరు తమరు, తమ కుటుంబ సభ్యుల శుభ కార్యములందు, శుభదినములలో ఇతరులకు సహాయం చేయడం ఆనంద దాయకము అని అధ్యక్షులు లయన్ అంకం చంద్రమౌళి అన్నారు.



## కారంపూడి లో ఘనంగా జరిగిన చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

### పాల్గొన్న టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు



జనసముద్రంన్యూస్ , ఏప్రిల్ 20 , పల్నాడు జిల్లా , మాచర్ల నియోజకవర్గం , కారంపూడి టౌన్ .పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ జాతీయ నేత , ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి పుట్టినరోజు సందర్భంగా శనివారం భారీ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన ,బిజెపి ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఉంగుటూరు నియోజకవర్గం స్వాతంత్ర అభ్యర్థి గా పుట్టా కుమార్ నామినేషన్



(జనసముద్రంన్యూస్, ఏలూరు జిల్లా, ఏప్రిల్ 20)ఏలూరు జిల్లా ఉంగుటూరు శాసనసభ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా ఉంగుటూరు కు చెందిన జర్నలిస్టు పుట్టా కుమార్ శనివారం తన నామినేషన్ ను రిటర్నింగు అధికారి ఖాజావలికి దాఖలు చేసారు.పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## రానున్న రోజుల్లో వాలంటీర్లకు ఉద్యోగ భవిష్యత్తు కలిగిస్తారని ఆళ్ల నాని వెల్లడి

జన సముద్రం న్యూస్ ఈరోజు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 20 ఏలూరు, ఏప్రిల్ 20 ౦ 7 వ డివిజన్, 53 సచివాలయంలో పని చేస్తున్న 11 మంది వాలంటీర్ లు స్వచ్ఛందంగా రాజీనామా సమర్పించీ, ఎమ్ఎల్. ఏ. క్యాంప్ కార్యాలయం లో ఆళ్ల నాని కలసి, తమ రాజీనామా విషయం తెల్పిన, రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతుగా పనిచేస్తామని తెలిపారు. రానున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వాలంటీర్ వ్యవస్థ పునరుద్దరించి, వారికీ మెరుగైన భవిష్యత్తు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసారని, రానున్న కాలం లో వాలంటీర్లకు ఉజ్వల భవిష్యత్ వస్తుందని ఆళ్ల నాని అన్నారు. కోలా భాస్కరరావు, మీడియా, కోఆర్డినేటర్, వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ.



## ముస్లింలు మైనారిటీలు అభివృద్ధి కొరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తది. ఆళ్లనాని వెల్లడి

జన సముద్రని ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 20ఏలూరు, ఏప్రిల్ 20 ౦ ముస్లిం, మైనారిటీలా సంక్షేమం, వారి అభివృద్ధి కొరకు పాటుపడే ఏకైక పార్టీ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వనా వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దుతూ నిచ్చి ఎమ్. పి., ఎమ్. ఎల్. ఏ. అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని, రానున్న జగన్ మోహనరెడ్డి ప్రభుత్వం లో మరిన్ని మేలులు జరుగుతాయని, మాజీ ఉపముఖ్య మంత్రి, వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని తెలిపారు. శనివారం ఎమ్. ఎల్. ఏ. క్యాంప్ కార్యాలయంలో 46 డివిజన్ కార్పొరేటర్ అయేషా సుల్తాన్ రియాజ్, పెంక్షన్ లైన్ మసీదు కమిటీ అధ్యక్షులు జిలాని బేగ్, కార్యదర్శి అబూబకర్, ఉపాధ్యక్షులు నవాబి, పెద్దలు అక్బర్, మాక్బుల్, తదితరులు కలసి,గతంలో తమ ప్రాంతంలో ముస్లిం షాజీ ఖానా స్థలం ఏర్పాటు చేసి పుననిర్మాణం, మసీదుల అభివృద్ధి, స్మశానం అభివృద్ధి, ఉర్దు స్కూల్ అభివృద్ధి, సిమెంట్ రోడ్లు, మురికి కాలవల నిర్మాణం మా ప్రాంత అభివృద్ధి పరిచిన ఆళ్ల నాని గారికి కృతజ్ఞతలు, అభినందనలు ముస్లిం పెద్దలు తెలియజేసారు. ఈ సందర్భంగా పెంక్షన్ లైన్ ముస్లిం యువత ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీ నుండి ఆళ్ల నాని సమక్షంలో వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ లో చేరారు. చేరిన వారిని పార్టీ ఖండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వంలో వెనుకబడిన వర్గాలకు మరిన్ని మేలులు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో కో అప్షన్ మెంబర్ ఎస్. ఎమ్. ఆర్. పెదబాబు, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ గుడిదేశీ శ్రీనివాస్, కిలాడీ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. కోలా భాస్కర రావు, మీడియా కోఆర్డినేటర్, వై. ఎస్. ఆర్. సి. పి.

# దెందులూరు నియోజకవర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ నామినేషన్ రూట్ మ్యాప్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 20 దెందులూరు నియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులకి నమస్కారం 22-4-2024 అనగా సోమవారం మన ప్రియతమ నాయకులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు నామినేషన్ వేస్తున్నారు ఉదయం 8 గంటలకు దుగ్గిరాల మన ప్రియతమ నేత చింతమనేని ప్రభాకర్ గారి నివాసం వద్ద నుండి నాయకులు కార్యకర్తలతో భారీ ర్యాలీ బయలుదేరి ఏలూరు ఫైర్ స్టేషన్ , పాత బస్టాండ్ ఆశ్రం హాస్పిటల్ వైపుగా దెందులూరు ఎమ్మార్వో కార్యాలయం వద్దకు చేరుకొని నామినేషన్ దాఖలు చేస్తారు కావున నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు , కార్యదర్శులు , క్లస్టర్ ఇన్చార్జిలు ,యూనిట్ ఇన్చార్జిలు , బూత్ ఇన్చార్జిలు గ్రామ పార్టీ అధ్యక్షులు , కార్యదర్శులు , మాజీ బ్యాంక్ ప్రెసిడెంట్ లు , మాజీ జడ్పీటీసీలు , ఎంపీపీ లు, సర్పంచ్ లు ఎంపీటీసీ ప్రస్తుత సర్పంచ్ లు ,ఎంపీటీసీ లు , తెలుగు యువత , టీఎన్ఎస్ఎఫ్ , ఐటిడిపి , మరియు అన్ని అనుబంధ విభాగాల నాయకులు మరియు బిజెపి ,జనసేన , నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నాము




# నర్సింగ్ విద్యార్థులకు వడదెబ్బ పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన. అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 20 నర్సింగ్ విద్యార్థులు వడదెబ్బ పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తద్వారా వడదెబ్బ మరణాలు నివారించుచ్చని అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు సూచించారు స్థానిక ఏలూరు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గజ్జల వారి చెరువు కు ట్రైనింగ్ నిమిత్తం వచ్చిన నర్సింగ్ విద్యార్థులకు వేసవికాలంలో ప్రజలు ఎక్కువగా ఎదుర్కొనే అనారోగ్య సమస్యల్లో ఒకటైన వడదెబ్బ గూర్చి అవగాహన కల్పిస్తూ ఎండలో పనిచేయడం వలన, దూరప్రాంతాలు ప్రయాణించడం వల్ల, శరీరం నుండి నీరు చెమట రూపంలో బయటకు పోవడం వలన వడదెబ్బకు గురై అవకాశం ఉందని ఎక్కువగా చిన్న పిల్లలు గర్భిణీ స్త్రీలు వయసులో పెద్దవారు వడదెబ్బను భారిన పడే అవకాశం ఉందని వడదెబ్బకు గురి కాకుండా "చేయవలసిన పనులు," "చేయకూడని పనులు " అధిక వేడిలో పనిచేయరాదని, కాటన్ దుస్తులు ధరించాలని, తలపగా, టోపీ,గొడుగు, ఎక్కువ ద్రవపదార్థాలు తీసుకోవాలని, నీడ ప్రాంతంలో పనిచేయాలని అవగాహన కల్పించాలని సూచించారు, వడదెబ్బకు గురైన వ్యక్తి కి నర్సింగ్ విద్యార్థిగా చేయవలసిన ప్రథమ చికిత్స గూర్చి, అలాగే ఓఆర్ఎస్ ద్రావణం ఎలా కలపాలి ఎంత కలపాలి ఏ విధంగా తయారు చేయాలి ఏ వయసుకి ఎంత తీసుకోవాలి అనే



విషయాలపై , %ూాూా% పాకెట్స్ లభించకపోతే ఇంటి వద్ద లభించే పదార్థాలతో ఏ విధంగా ఓఆర్ఎస్ ద్రావణం తయారుచేసుకోవచ్చు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, ఆరోగ్య కార్యకర్తలు మహాలక్ష్మి భవాని, %ూు% చిట్టిబాబు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# స్వీప్ నోడల్ అధికారి, డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ ను అభినందించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 20కలెక్టరేటులో ఏర్పాటు చేసిన స్వీప్ ఫోటో ప్రదర్శనను స్టాల్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తపర్చిన ఎన్నికల అధికారులు కరచాలనంతో స్వీప్ నోడల్ ఆఫీసర్, డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ కు ప్రశంసలు ఏలూరు: జిల్లాలో జరుగుతున్న స్వీప్ కార్యక్రమాలను ఎన్నికల వ్యయ పరిశీలకులు పి. కీర్తి నారాయణ, మెహెరామ్ గౌరవ్ మధుకర్, షేరింగ్ జోర్డన్ భూటియ క్షుణ్ణంగా పరిశీలించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల వ్యయంపై జిల్లా నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి %ఱ% స్వీప్ నోడల్ అధికసారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ గత డబ్బై రోజుల నుంచి జిల్లాలో జరుగుతున్న స్వీప్ కార్యక్రమాలపై నివేదిక సమర్పించారు. అనంతరం స్వీప్ కార్యక్రమాలుపై ఏర్పాటు చేసిన దృశ్య ప్రదర్శన స్టాల్ ను ఎన్నికల వ్యయ పరిశీలకుల బృందం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అధికారులకు వివరిస్తూ జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ శాతం పెంచడానికి, ఏథికల్ ఓటింగ్ జరుపడానికి సుమారు



2200 ఓటర్ చైతన్య కార్యక్రమాలు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చేపట్టడం జరిగిందని అన్నారు. ఇప్పటికే అనేక వర్గాల వారిని సమావేశ పర్చి అవగాహన సదస్సులు, మానవహారాలు, ర్యాలీలు, ముఖాముఖీ కార్యక్రమాలు నిర్వహించామని బృందం దృష్టికి డీపీఓ తీసుకొచ్చారు. 'అమ్మ పిలుస్తుంది' అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా దూరప్రాంతంలో ఉన్న ఓటర్లకు జిల్లా యంత్రంగం ఓటర్ల స్లిప్స్ తో పాటు ఆహ్వాన పత్రిక పంపి పోలింగ్ రోజు ఓటర్లను పిలిపించి ఓటింగులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. జిల్లాలో జరుగుతున్న స్వీప్ కార్యక్రమాలు బాగున్నాయని పోలింగ్ శాతం పెంచడానికి స్వీప్ నోడల్ ఆఫీసర్, డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ చేస్తున్న కృషిని ఎన్నికల ఎక్సపెండిచర్ ఆబ్జెర్వర్స్ అధికారుల సమీక్షా సమావేశంలో అభినందించారు.

# సొంత పార్టీ కార్యకర్తలని, చోటా మోటా నాయకులను.. పట్టించుకోని నాయకుడు

**నియోజకవర్గంలో ప్రజలను ఆదుకుంటాడట... వినడానికి విడ్డూరంగా లేదా**

**అమ్మకు అన్నం పెట్టలేని వాడు... పిన్నమ్మకు బంగారు గాజులు తీసిస్తాడట..**

**అంటున్న విశ్లేషకులు..**





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 20 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో అధికార పార్టీలో గుసగుసలు మొదలయ్యాయి, ఐదొతూరి కూడా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నందున నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలు అభిమానులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.. కానీ ఎలక్షన్ల కోసం.. పార్టీ కోసం ..మా జీవితాల్ని ప్రణంగా పెట్టి పార్టీ జెండాలు మోస్తూ తిని తినక ఎండనక వాననక పార్టీ జెండాలు మోసి తిరుగుతూ ఉంటే కార్యకర్తలు గాని, చోట మోట నాయకులు గాని పట్టించుకునే వారే కరువయ్యారు పార్టీలో నీవు ఎలా ఉన్నావు... నీ పరిస్థితి ఏంటి ..నీవు పార్టీ కోసం చాలా శ్రమిస్తున్నావు, రోజుకు 14 గంటలు వర్క్ చేస్తున్నావు, అనడమే తప్ప మాకు సహాయం చేసే నాయకుడె లేరు.. అంటూ అక్కడక్కడ కార్యకర్తలు చోటామోటా నాయకులు గుసగుసలు పడుతున్నారని వినికిడి..! పార్టీలో చేరకముందు ఐదు ఎకరాల పొలము ఒక కారు ఒక బైకు ఉండేది, ఈరోజు నా దివాలా ఎత్తిపోయిన నాయకుడు అని చెప్పుకుని మనసు చంపుకొని తిరుగుతున్నారని.. అధికార పార్టీ విశ్లేషకులు అక్కడక్కడ గుసగుసలా పడటం గమనారహం... మేము ఎందుకు డబ్బులు ఇవ్వాలి..? ఎందుకు ఖర్చు పెట్టాలి..? అనే నాయకులే తప్ప, తిన్నావా మంచినీళ్లు తాగావా అని అడిగేవారు కరువయ్యారు.. ప్రజలు కూడా నాయకుని చూసి ఓటేయాలి తప్ప నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యేలు చూసి ఓటు వేసే కాలం పోయిందని రాజకీయ విశ్లేషకులు ప్రజలు గుసగుసలు పడుతూ చెప్పుకొనుచున్నారని వినికిడి.... ఇదే జరిగితే రైల్వేకోడూరు నియోజకవర్గంలో" బావిలోకి దింపి శాంతాడు వదలడం" పక్కా అంటూ గుసగుస లు పడుతున్నారు... పార్టీ కోసం పని చేసినోళ్లు పదులు సంఖ్యలో అప్పుల్లో కూరికిపోయి మింగలేక.. కక్కలేక... ఉన్నట్లుగా తిరుగుతూ గుటుకుల మింగుతున్నారని వినికిడి... ఇదే విధంగా రిపీట్ అయితే మే ఐదో తారీకు "గంపగుత్తగా" ఐదు మండలాల్లో ఉన్నటువంటి నాయకులు పార్టీ కార్యకర్తలు చాలావరకు.. అనురాగం.. ఆప్యాయత.. అభిమానం.. చూపుతున్న పార్టీ లోకి పోవడం తద్య మంటూ.. విశ్లేషకులు, పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు, చోటామోటా నాయకులు, గుసగుసలు పడుతున్నారని వినికిడి దీనికి నిదర్శనం... ఐదు మండలాల్లో ఉన్నటువంటి రాజకీయం కలిగినటువంటి, ఎలక్షన్ అప్పుడు ముందుండి నిలబడి ఎలక్షన్ చేపించగలిగే వ్యక్తులు పక్కా పార్టీలోకి జంపు కావడం.. భజన చేసే వాళ్ళు దగ్గర పెట్టుకోవడం వల్ల నియోజకవర్గంలో అధికార పార్టీ గ్రిప్ తగ్గిపోవడానికి నిదర్శనం ఉంటూ గుసగుసలు పడుతున్న విశ్లేషకులుఓడితే మా బ్రతికేంటి అంటున్న కార్యకర్తలు... వేచి చూద్దాం అంటున్న విశ్లేషకులు.

# పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వినియోగించు కోలేనివారు "హెూం ఓటింగ్ " సద్వినియోగం చేసుకోవాలి



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 20దెందులూరు ఆర్వో బి.లావణ్య వేణి ఏలూరు/ దెందులూరు, ఏప్రిల్, 20 : పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వినియోగించుకోలేనివారు "హెూం ఓటింగ్ " సద్వినియోగం చేసుకోవాలని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి చెప్పారు. పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోలేని విభిన్న ప్రతిభావంతులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారు, 85 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులు వారి కోసం "హెూం ఓటింగ్ " ద్వారా ఇంటి వద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. దీని కోసం అర్హులైన అభ్యర్థులు ఫారం-12 (డి) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫారం-12 (డి) ను సంబంధిత పోలింగ్ బూత్ స్థాయి అధికారి లేదా తహసీల్దార్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన హెల్ప్ డెస్క్ నుండి గాని పొంది ధరఖాస్తుని పూర్తిచేసి ఈనెల 23 వతేదీలోగా తిరిగి వారికి అందించాలన్నారు. దరఖాస్తులను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పరిశీలించి, అర్హతను పరిశీలించి అర్హత కలిగిన వారికి మే, 2వ తేదీ నుండి 5వ తేదీ లోగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు ఇంటి వద్ద ఓటు వేయు అవకాశం కల్పించబడుతున్నారు. సదరు "హెూం ఓటింగ్ " ప్రక్రియ ఎన్నికల ప్రిసైడింగ్ మరియు ఇతర ఎన్నికల అధికారులు, మైక్రో ఒబ్జెర్వెర్, బీఎల్ ఓ లు, సెక్టార్ అధికారులు మరియు పార్టీల ఏజెంట్ల సమక్షంలో వీడియోగ్రఫీ ద్వారా ఓటింగ్ జరుగుతుందన్నారు.




# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## SVEEP కార్యక్రమంలో అధికారుల వారు అవగాహన సదస్సు ఏర్పాటు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 20 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో కోడూరు మండల కేంద్రంలో %ూాఎజుజూ% కార్యక్రమంలో భాగంగా ఓటర్ల అవగాహనా కార్యక్రమమును స్థానిక తహసీల్దారు వారి కార్యాలయం నుండి రిటర్ణింగ్ అధికారి వారు, తహసీల్దారు వారు వారి సిబ్బంది, ఐసిడిఎస్ , వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు అలాగే హై స్కూల్ పిల్లలతో కలిసి మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగినది. అనంతరం ఐసిడిఎస్ సిబ్బంది వేసిన రంగవల్లులను ఎంపీడీవో, ఎమ్మార్వో, సిడిపిఓ తిలకించి ఓటర్స్ ని ఎడ్యుకేట్ చేస్తూ రంగవల్లు వేయడం జరిగింది.



# వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలోకి చేరికలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 20, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మండలంలోని గుండ్లపాడు గ్రామంలో నివసించే పెరిక కులానికి చెందిన 25 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి టిడిపి , జనసేన , బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తన నివాసంలో శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి బ్రహ్మానంద రెడ్డి , రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి , పంగులూరి పుల్లయ్య మరియు గుండ్లపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మాచర్ల నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల విలేకురుల సమావేశం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 20, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. ఈనెల 24న నరసరావుపేటలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి అభ్యర్థుల విజయం కోసం జరుగుతున్న సమావేశంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహా జననేత మంద కృష్ణ మాదిగ పాల్గొంటారు. కావున పల్నాడు జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు వేలాదిమంది పాల్గొనాలని ఎంఎస్పీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డిపర్తి శ్రీనివాసరావు మాదిగ కోరారు . వైసీపీ ఓటమే లక్ష్యంగా టీడీపీ గెలుపులో మాదిగలు క్రియాశీలక పాత్ర పోషించాలని, అలాగే టీడీపీ గెలుపు మాదిగల గెలుపు అని, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రమ్మారెడ్డి గెలుపు మాచర్ల నియోజకవర్గ మాదిగల గెలుపు గా భావించాలని , అందుకు ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ కార్యకర్త కష్టపడి గెలుపు దిశగా పని చేయాలని కోరారు . ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరు రమేష్ మాదిగ, ఎంఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు గెరా చిన మల్లయ్య మాదిగ , మాచర్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు మాచర్ల రూబెన్ మాదిగ, దేగల యాకోబు మాదిగ ,తాళ్లూరి యాకోబు మాదిగ అందుగుల ధీనయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు - టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.20. ఎన్టీఆర్ స్టేడియం నుండి గుడివాడ ప్రధాన వీధుల గుండా టిడిపి కార్యాలయం వరకు 4వందల సైకిళ్లతో జరిగిన ర్యాలీ. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, పార్టీ శ్రేణులతో కలిసి చంద్రబాబు పుట్టినరోజు కేక్ కట్ చేసిన రాము కుటుంబ సమేతంగా సైకిల్ ర్యాలీలో పాల్గొని పార్టీ శ్రేణులను ఉత్సాహపరచిన వేనిగండ్ల రాము ఎన్టీఆర్ స్టేడియం వద్ద ప్రారంభమైన సైకిల్ ర్యాలి నెహ్రూ చౌక్, నాగవరప్పాడు ఎన్టీఆర్ విగ్రహం, రాజేంద్రనగర్ ఈ సేవ రోడ్డు,రాజేంద్ర నగర్, ఎన్టీఆర్ కాలనీ,గుడ్ మెన్ పేట, ముబారక్ సెంటర్, పెద ఎరుకపాడు, బేతవోలు, జగన్నాధపురం, వరల వీధి మీదుగా ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక) వరకు సాగింది. వెనిగండ్ల రాము పాయింట్స్ చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా నేడు గుడివాడ ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు.అభివృద్ధి ప్రదాత చంద్రబాబు,ద్వారానే రాష్ట్ర అభివృద్ధి. ఐదేళ్లుగా సీఎం జగన్ రెడ్డి చేతిలో దగాపడ్డ వర్గాలన్నీ, చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నాయి. బాబు గెలిస్తేనే యువతకి జాబు వస్తుంది,రాష్ట్రం వెలిగిపోతుంది. సీఎం జగన్ ప్రభుత్వం పై కసి,చంద్రబాబుపై ప్రేమ ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తుంది. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని బతికించేది చంద్రబాబు. గుడివాడలో మార్పు మొదలైంది.ఒక్క పిలుపుతో ఇన్ని వేల మంది యాత్రలో పాల్గొన్న సోదరులందరికీ ధన్యవాదాలు. చంద్రబాబు ఇప్పటికి నవ యువకుడు,ఇంత ఎండల్లో కూడా 20 గంటలు కష్టపడుతున్నారు. రాత్రులు తిరిగి పగలు పడుకొనే-గుట్కా నానికు చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి లేదు. సైకిల్ ర్యాలీలో గుడివాడ టిడిపి అధ్యక్షుడు దీంట్యాల రాంబాబు,రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటీ సన్యాసిరావు,గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్,గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరు సురేంద్ర బాబు, గుడివాడ బిజెపి అధ్యక్షుడు ఎర్రపోతు అర్జున్, గుడివాడ టౌన్, రూరల్, నందివాడ మండలం, గుడ్లవల్లేరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేమంతా సిద్ధం రోడ్ షో విజయవంతం చేయండి

## ఉత్తర నియోజకవర్గం పార్టీ శ్రేణులతో శ్రీ కె కె రాజుగారు సమీక్ష



జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఏప్రిల్20, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై జగన్మోహన్ రెడ్డి గారు మేమంతా సిద్ధం బస్సు యాత్ర ద్వారా విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిదిలో ఆదివారం ప్రవేశించి రోడ్ షో జరగనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఈ పర్యటన విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కె కె రాజు గారు సూచించారు. ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం లో గల వార్డు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని అన్నారు. విశాఖ పరిపాలన రాజధానిగా చేసి ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు మన ముఖ్యమంత్రి గారు కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు.ఈ ఆదివారం జరుగనున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో %ఎఖూజూ×=% చైర్మన్ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు శ్రీ చొక్కాకుల వెంకటరావు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కట్టుమురి సతీష్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపాహునుక్,అల్లు శంకర్ రావు,సీనియర్ నాయకులు జి. వి రవి రాజు,బొగ్గుశ్రీను,స్టాండింగ్ కమిటీ మెంబెర్ చల్ల రజిని ఈశ్వరరావు, కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు.కె అనిల్ కుమార్ రాజు,సాడిపద్మారెడ్డి సారిపిల్లి గోవింద్, ఆళ్ల లీలావతి శ్రీనివాస్, పి.ఉష శ్రీ, వావిలాపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,భర్కత్ ఆలీ,కె వి యన్ శశికళ,కో -ఆప్షన్ మెంబెర్ సేనాపతి అప్పారావు,%జీజూ% మండలం కో -ఆర్డినేటర్ భగతి విజయ్,మాజీ కార్పొరేట్ర్ బులుసు జగదీష్, పామెటి బాబ్జి,జి వి రమణి,వార్డ్ అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ,%యిఎం% కన్వీనర్ కె.మురళి కృష్ణ రెడ్డి, నీలిరవి, వసంతల అప్పారావు,అమర్ రెడ్డి,మరియు రాయుడు శ్రీను, నూకరాజు,పాండవ శ్రీను, రమేష్, యన్.రవికుమార్,ఐ రవికుమార్, సురేష్, బి.కిరణ్, అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరు నియోజకవర్గంలో... ఉమ్మడి పార్టీ గెలుపు తద్యం అంటున్న "అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారు"

### మా ముక్క వారి కుటుంబం పైన.. ప్రజలలో ఇంత ఆదరణ, అభిమానం, ఉందా...! నాకే ఆశ్చర్యం అనిపిస్తున్నది.. అంటున్న "యువ నాయకురాలు ముక్క శిరీష వారు"

### మన జీవనశైలిని తెలుసుకుని.. ఇంటి వద్దకు వచ్చి సహాయం చేయగల వ్యక్తి "ముక్క సాయి వికాస్ రెడ్డి" అంటున్న వృద్ధులు



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 20 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో వెంకట్ రెడ్డి పల్లి పంచాయతీలో ఎస్టీ కాలనీ ఎస్సీ కాలనీ మరియు అరుంధతి వాడ గ్రామాలలో తెలుగుదేశం ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి వారి సతీమణి అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారు మరియు ఎన్ డి ఏ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దాదాపుగా 200 మంది పైబడి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది.... రైల్వే కోడూరు నియోజకవర్గంలోచిట్వేల్ మండలం మైలపల్లి పంచాయితీ లో బట్టువారి పల్లి, నడింపల్లె, హరిజనవాడ, అరుంధతివాడ నందు బాబు సూపర్ సిక్స్ డోర్ టు డోర్ ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించిన "డేర్ అండ్ డైనమిక్" తెలుగుదేశం యూత్ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి వారి సతీమణి శిరీష వారు, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ,నరసింహ రాజు, పవన్ రాజు, తేజ, నాగేంద్ర, యానాది రాజు, సుక్కరాజు ఎల్లంరాజు, రాజా, పాండురాజు నాగరాజు, వేణుగోపాల్ రెడ్డి బత్తిన సి వెంకటేష్ రాజా, రవీంద్ర రాజు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, శివ, ఎన్ నాగేష్, వి రాజు, సి సుబ్రహ్మణ్యం రాజు, వి తిరుపాల రాజు, తిరుమలయ్య, నాగేష్, సుబ్బయ్య, రామయ్య, కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రైల్వే కోడూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా.. గోశాల దేవికి "బి "ఫామ్ ..ఇచ్చిన" వైఎస్ షర్మిల రెడ్డి" అన్యాయాన్ని ఎదిరించగలిగే, దమ్మున్న మహిళ నాయకురాలు" ఈ గోశాల దేవి"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 20 జన సముద్రం న్యూస్ ఉమ్మడి కడప జిల్లా లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర. పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో షర్మిల రెడ్డి చేతల మీదుగా కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి గోసాల దేవికి రాష్ట్ర నాయకులు నల్ల కదిరి గాళ్ళ శాంతయ్య సమక్షాన. "బి "ఫామ్.. ఇచ్చారు బి ఫామ్ తీసుకున్న తర్వాత "వైయస్ షర్మిల రెడ్డి కి" మరియు రాష్ట్ర మీడియా చైర్మన్" తులసి రెడ్డి కి" ఎల్లవేళలా వెంటే ఉంటూ మీ రుడం తీర్చుకునే భాగ్యాన్ని కల్పించారు... అంటూ ఆనందభాష్పాలతో షర్మిల రెడ్డికి దండం పెట్టి గోశాల దేవి కృతజ్ఞతలు తెలిపారు..



## శ్రీ శ్రీరంగరాజు పల్లి పంచాయతీలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించిన సవితమ్మ"

శ్రీ సత్య సాయి జిల్లా జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20 పెనుకొండ నియోజకవర్గం (పరిగి మండలం) శ్రీరంగరాజు పల్లి పంచాయతీ పాపిరెడ్డి మోత్కుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించిన టిడిపి .జనసేన. బిజెపి. ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ గ్రామాల్లోఇంటింటికి వెళ్లి ఓటర్ మహాశయులను ఓట్లు అడుగుతూ తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టబోయే ఆరుపథకాలు గురించి క్షుణ్ణంగా వివరించారు . అనంతరం ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు నీరాజనుల పలుకుతున్నారని సవితమ్మ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరిన టిడిపి అభ్యర్థి సవితమ్మ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## చిర్రి బాలరాజుకు బొరగం శ్రీనివాస్ సంపూర్ణ మద్దతు

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు జిల్లా పొత్తు ధర్మాన్ని పాటించి పోలవరంలో జనసేనను గెలిపిస్తామన్న టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ ఇంటికి వెళ్లిన చిర్రి బాలరాజు అనంతరం ఉమ్మడిగా మీడియాతో మాట్లాడిన ఇరు పార్టీల నేతలపోలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో జనసేన-టీడీపీల మధ్య సమన్వయ చర్చలు ఫలించాయి. కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు కి సంపూర్ణ మద్దతు అందిస్తానని టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ స్పష్టం చేశారు. కొంతకాలంగా తెలుగు తమ్ముళ్లలో నెలకొన్న సంధిగ్ధతను తొలగిస్తూ బొరగం శనివారం నాడు అందరితో కలిసి మీడియాతో మాట్లాడారు.అధిష్టానం ఆదేశాలమేరకు పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ పోలవరంలో జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు ని గెలిపించడానికి నూటికి నూరు శాతం కట్టుబడి ఉంటానని బొరగం శ్రీనివాస్ చెప్పారు.టీడీపీ-బీజేపీ-జనసేన శ్రేణులు సమిష్టిగా పనిచేసి దుర్మార్గ వైసీపీ జగన్ పాలనను అంతం చేస్తామని నేతలు అన్నారు.పోలవరం స్థానంలో జనసేన-టీడీపీ-బీజేపీ కూటమి కచ్చితంగా గెలుస్తుందని, అలాగే రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని చిర్రి బాలరాజు అన్నారు. బొరగం శ్రీనివాస్ టీడీపీ శ్రేణులు, బీజేపీ శ్రేణులతో కలిసి ఇకపై ప్రచారాన్ని హోరెత్తిస్తామన్నారు. తదనంతరం నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్బంగా కేక్ కటింగ్ చేసుకొని జన్మదిన వేడుకలను జరుపుకున్నారు..ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, మాజి %ూవీజ% చైర్మన్ పారెపల్లి రామారావు జిల్లా నాయకులు ఎంద్రప్రగడ శ్రీనివాస్, ఉండవల్లి సోమ సుందరం ,తెలుగుదేశం పార్టీ 6 మండల అధ్యక్షులు,బీజేపీ నాయకులు, మూడు పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు రైతుల సమస్యలు కష్టాలు తెలుసుకొనుటమే ధ్యేయం



కొయ్యలగూడెం మండలంలో గవరవరం, పొంగుటూరు, కొయ్యలగూడెం, డిప్ప కాయలపాడు, కొయ్యలగూడెం గ్రామాల్లో పర్యటన భాగంగా చిర్రి బాలరాజు గపర్యటించడం జరిగిందిఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వారికి అధికార పార్టీ చేసిన అన్యాయాన్ని గుర్తు చేస్తూ, రైతుల కష్టాలను తెలుసుకుంటూ, గ్రామాల్లో ఉన్న సమస్యలన్నిటికీ పరిష్కారం కావాలన్న ,ఈ రాక్షస పాలన నుండి విముక్తి పొందాలన్న కూటమి అభ్యర్థిని గెలిపించుకోవాల్సిందిగా కోరారు ప్రచారంలో ఆడపడ ుచుల ను ,అన్నదమ్ములను ,అవ్వ,తాతలను ఆప్యాయంగా పలకరిస్తూ ఉమ్మడి పార్టీల యొక్క మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ,ఎమ్మెల్యే అభ్యర్థి అయిన చిర్రి బాలరాజు కి గాజు గ్లాసు గుర్తుపై, పార్లమెం టు అభ్యర్థి అయిన పుట్టా మహేష్ యాదవ్ కి సైకిల్ గుర్తుపై ఓటు వేయవలసిందిగా అభ్యర్థిం చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,బీజేపీ, సీనియర్ నాయకులను, కలిసి మద్దతు కోరడమైనది. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి ముఖ్య నాయకులను,స్థానిక నాయ కులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది



## గోండ్వానా దండకారణ్య పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మడకం వెంకటేశ్వరరావు నామినేషన్

జనసంద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు జిల్లా జీలుగుమిల్లి/ బుట్టాయిగూడెం ఏప్రిల్ 20. .. బుట్టాయిగూడెం మండలం కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద శనివారం గోండ్వానా దండకారణ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మడకం వెంకటేశ్వరరావు పోలవరం నియోజకవర్గ గోండ్వానా దండకారణ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. సూర్య తేజ కి అందించారు




**మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి 74వ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎన్డీఏ కూటమి కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు నరసింహ రెడ్డి గారు మరియు మాగుంట రాఘవ రెడ్డి గారు కార్యక్రమం లో పాల్గొన్న కనిగిరి ఎంపీపీ,మండల పార్టీ అధ్యక్షులు, నంబుల వెంకటేశ్వర్లు పాల్గొన్న టీడీపీ నాయకులు**

## జై అనిరుద్ , శృశాంక్ పుట్టినరోజు సందర్భంగా గొప్ప అన్నదానం





ఓబులవారిపల్లి/రైల్వే కోడూరు
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చెన్నరాజుపోడు వాస్తవ్యులు జి వెంకటేష్, రాధికా ల ముద్దుల కుమారుడు జై అనిరుద్, సుశాంక్ పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమమునందు వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు గొప్ప అన్నదాన కార్యక్రమం అందులో భాగంగా అనేక రకాల రుచికరమైన కూరలతో అనేక రకాల రుచికరమైన భోజనాలతో ప్రత్యేక పాయసంతో ఆరోగ్యకరమైన పండ్ల మరియు పండ్ల రసాయనాలు అందించి ప్రత్యేకంగా స్వయంగా అందరి ఆకలి తీర్చిన చెన్నరాజుపాడు వాస్తవ్యులు గౌనూతల పేరయ్య, గౌనూతల ఆజమ్మ కుమారుడు జి వెంకటేష్ కోడలు రాధిక ముద్దుల కుమారుడు జై అనిరుద్ చేతుల మీదుగా అందరికీ వడ్డించి అందరి ఆకలి తీర్చారు అంతకుముందు భారీ కేక్ కట్ చేసి వృద్ధుల, దివ్యాంగులకు బాలబాలికులకు ప్రత్యేకంగా పంచిపెట్టారు ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో జై అనిరుద్, సుశాంక్ అవ్వ పార్ల నాగేశ్వరి తాత పార్ల సుబ్రమణ్యం కుప్పాల ముని చంద్రయ్య సుబ్బమ్మ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు
ఇలాగే ఎవరైనా పుట్టిన రోజులు పెళ్లి రోజులు మరి ఏవైనా శుభకార్యాలకు అన్నదానం చేయదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి నమోదు చేసుకొని జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా తెలిపారు
సంప్రదించవలసినఫోన్‌నెంబర్స్9703105755,90141 84279

## తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మ దిన వేడుక:వృద్ధాశ్రమం లో పండ్ల పంపిణీ

జనసముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:20
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,& మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా దేవరకొండ లో వృద్ధాశ్రమం లో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన దేవరకొండ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి వస్కుల కృష్ణయ్య ఈ కార్యక్రమం లో నెరెడుగొమ్ము మండల అధ్యక్షుడు కోతి అమరేందర్ రెడ్డి, చందంపేట మండల అధ్యక్షుడు బ్రహ్మాచారి, దేవరకొండ పట్టణ అధ్యక్షుడు నీల సుమన్,చందంపేట మండల ప్రధాన కార్యదర్శి దొడ్డి శ్రీను, టి ఎన్ ఎస్ ఎఫ్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్, జర్పుల జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..




## భా జాపా గడప గడపకు ప్రచారం
## బీ జె పీ పార్లమెంట్ అభ్యర్థి శానం పూడి సైదీ రెడ్డి గెలుపు ఖాయం



జనసముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:20
భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణంలో 86వ బూత్ లో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడప గడపకు ప్రచారం చేస్తున్న బీజేపీ జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు కిసాన్ సమ్మాన్ నీధి ని అందిస్తూ వ్యసాయ పనిముట్లకీ సబ్సిడీ, వరికి మద్దతు ధర కల్పించింది మోదీ ప్రభుత్వం .అలాగే 70 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఎలాంటి అభివృద్ధి చెందలేదని బీజేపీ 10 సంవత్సరాలలో తెలంగాణలో జాతీయ రహదారులు 2500 కిలోమీటర్లు వేసిన ఘనత, గిరిజనుల కోసం యూనివర్సిటీ, 4వందే భారత్ రైళ్లు, పేద ప్రజలకోసం ఆయుష్మాన్ భారత్ పేరుతో 10 లక్షల ఉచిత వైద్య సదుపాయాలు కల్పించినది బీజేపీ మోదీ ప్రభుత్వం మాత్రమే. అందుకే మరొక్కసారి బీజేపీకి అండగా ఉండి దేశ రక్షణ, భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలపడం కోసం ప్రతి ఒక్కరూ బీజేపీ కమలం పువ్వు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, బూత్ అధ్యక్షులు కాసోజు విజయ్, జూలూరు శ్రీను ,ఎస్సీ మోర్చా పట్టణఅధ్యక్షులుమాతంగిప్రేమ్,శివతదితరులుపాల్గొన్నారు.

## యాదాద్రిలో ముగిసిన వసంత నవరాత్రి ఉత్సవాలు

యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్. 20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీవారి కొండపై శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న వసంత నవరాత్రి ఉత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. సీతారామహనుమత్‌మూలమంత్రజపము, దశకాంతి పంచసూక్త పారాయణలతో అభిషేకాలు చేసి రామాయణపారాయణం నిర్వహించారు.
అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించి ఉత్సవాలకు ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చక బృందం భక్తులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీకి శవపేటిక వితరణ




కామేపల్లి మండలం జనసముద్రం ఏప్రిల్ 20:
కామేపల్లిమండలంలోనిమద్దులపల్లిఉమ్మడిగ్రామపంచాయతీకి గుండా వెంకట్ రెడ్డి గారు వారిఅక్క బావ గార్ల పేరుపై శవపేటికలు 70 వేల రూపాయలు పెట్టి గ్రామ పంచాయతీకి డొనేట్ చేయటం జరిగింది మద్దులపల్లి లాల్య తండా గ్రామ రాజకీయ నాయకులు పాల్గొని బాక్స్ గుండా వెంకట్ రెడ్డి గారి కుటుంబాని అభినందిస్తూ గ్రామపంచాయతీకి రెండు గ్రామాల పెద్దల సమక్షంలో జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ బాదావత్ శ్రీనివాస్ సామ మోహన్ రెడ్డి కాట్రాల రాంబాబు ఎంపీటీసీ గబురు నాయక్ లాల్య తండా రామ్ చందర్ నాయక్ గోపిరెడ్డి ఆడప ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కు వినియోగించుకునే వారికి పోలీసు వారి సహకారం ఎప్పుడూ ఉంటది. ఏలూరు టూ టౌన్ సిఐ ప్రభాకర్ వెల్లడి

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 20
ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఐపీఎస్ ఏలూరు డిఎస్పి ఈ శ్రీనివాసులు యొక్క ఆదేశాలపై ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ ఎస్సైలు షేక్ సాదిక్, షేక్ మదీనా భాష మరియు వారి యొక్క సిబ్బంది తో కలిసి ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లంకపేట ఇజ్రాయిల్ పేట కుమ్మరి రేవు మరియు తాపీ మేస్త్రి ఏరియాలలో ఉన్న పోలింగ్ స్టేషన్ ఏరియాలలో పోలీస్ సిబ్బంది మరియు సాయుధ పోలీస్ లతో కలిసి ఫ్లాగ్ మార్చిన నిర్వహించిన ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ ఎస్సైలు షేక్ సాదిక్, షేక్ మదీనా భాష లు దేశవ్యాప్తంగా మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ వారు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ ను అమలులోకి తీసుకొచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ ఉండాలని, మతపరమైన అంశాలలో రాజకీయ ప్రసంగాలు ఉండరాదని, ప్రజలు వారికి నచ్చిన రాజకీయ పార్టీపై అభిమానంతో ఎదుట పార్టీని విమర్శించరాదు ఆని, ఎన్నికల ఏమైనా నిబంధనలను అనుసరించి ప్రయాణ సమయాలలో 50 వేల రూపాయల కంటే ఎక్కువ నగదు కలిగి ఉంటే దానికి సంబంధించిన



డాక్యుమెంట్లను కలిగి ఉండాలని, ప్రజలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు నిర్భయముగా పక్షపాతం లేకుండా ప్రలోభాలకు గురికాకుండగా ఓటు హక్కు వినియోగించుకునే లాగా పోలీసు వారి మేమున్నామని భరోసాను కల్పించినారు,
ఎన్నికల ను అనుసరించి ప్రజాశాంతికి భంగం కలిగించే లాగా ఎవరైనా ప్రవర్తించిన లేదా సహకరించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ తెలియ చేసినారు.
రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, ప్రతి విషయంలోనూ ఎన్నికల పరిశీలకులు నిఘా ఉంటుందని ప్రతి ఒక్కరూ ఎన్నికలప్రశాంతమైనవాతావరణంలోనిర్వహించడానికిపోలీసువారుతీసుకుంటున్నచర్యలకుసహకరించాలనిఏలూరుటూ టౌన్ ఇన్స్పెక్టర్ విజ్ఞప్తి చేసినారు

## ఓటు హక్కు ద్వారా రాక్ష పరిపాలన శరణ గీతం పాడుదాం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బడేటి చంటి వెల్లడి

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 20
సైకిల్ ప్రజారోగ్యానికి ఎంత మేలు చేస్తుందో ఆ విధంగానే తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, సంక్షేమానికి అంతకంటే పెద్దపీట వేస్తుందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు 47వ డివిజన్ ఇజ్రాయేల్ పేటలో శనివారం ఉదయం నిర్వహించిన ప్రజా సంకల్పయాత్రలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. కూటమి అధికారంలోకి వస్తే అమలుచేసే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ... జగన్ చేతకాని పాలనతో ప్రజా జీవితాలు తలకిందులు అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమికి వస్తోన్న ప్రజాదరణను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులువిషప్రచారంచేస్తున్నారని ఆరోపించారు.
కూటమిఅధికారంలోకిరాగానేఆయాగ్యారెంటీ



సంక్షేమ పథకాలు అమలుచేస్తామని చెప్పారు.
ఇప్పటివరకు ఏలూరు నగరంలోని 50 డివిజన్లలో 85 శాతం ప్రజలను కలిశానని చెప్పారు. ఎండల్లో కూడా తన పట్ల ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు మరువలేనివని, వారు రుణం తప్పకుండా తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. వైసీపీ పతనానికి నాంది పడిందని, గతం కంటే ప్రజా చైతన్యం వెల్లివిరుస్తోందని, సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవని బడేటి చంటి పేర్కొన్నారు. ప్రజలు మే 13వతేదీకోసంవెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారని,



తమ ఓటు హక్కు ద్వారా రాక్షస పాలనకు చరమగీతం పాడాలని ఒక నిర్ణయానికి వచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, జనసేన నగర అధ్యక్షులు నాగిరెడ్డి కాశీ నరేష్,డివిజన్ కార్పొరేటర్ వందనాల దుర్గభవాని శ్రీనివాస్ జూంజు మోజెష్, కత్తి బాబ్జి, యోహాను, పండు, దేవరాజు, గంగయ్య,రాజేష్ మరియు టీడీపీ & జనసేన & బీజేపీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఉదయం 5 గంటలకు కాలనీకి ఆర్టీసీ బస్సు ఆనందంలో కాలనీవాసులు

**- ఇంతకు మునుపులాగే ప్రతి గంటకు ఒకసారి కాలనీకి బస్సులు వచ్చే విధంగా కృషి చేస్తా:ఉల్లెంగుల బలరాములు కాలనీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా(ఏప్రిల్ 20)
జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గం పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో నివసించే ప్రజలంతా పేద ప్రజలే వారి బ్రతుకుతెరువు కోసం హైదరాబాద్ పరిసర ప్రాంతంలో మేడ్చల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉద్యోగాలు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. అలాంటి వారికి ఉదయం డ్యూటీ కి వెళ్లే సమయంలో సరైన ఆర్టీసీ బస్సు సర్వీస్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ నుండి మెయిన్ రోడ్ కు పోవాలంటే రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్తున్నారు. ఇట్టి విషయాన్ని గమనించిన కాలనీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉల్లెంగుల బలరాములు ఉప్పల్ డిపో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులతో సంప్రదింపులు జరిపి ఉదయం వేళలో కచ్చితంగా నైట్ హాల్ట్ బస్సును ఏర్పాటు చేయాలని వారిని విజ్ఞప్తి చేశారు. విషయం పైన స్పందించిన అధికారులు రాజీవ్ గృహకల్ప కాలనీకి నైట్ హాల్ట్ బస్సులను నడపడానికి అంగీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకుముందు ఆర్టీసీ బస్సు సర్వీస్లు మనకు ఉపయోగకరంగా ఉండేదని కొన్ని ఇబ్బందికర సంఘటనలు జరగడం వలన ఆర్టీసీ బస్సుల రద్దు జరిగిందని గతంలో



మన కాలనీలో ఆర్టిసి బస్సులు నైట్ హాల్ట్ ఉండేవని ఆ సందర్భంలో బస్సులో డిజిల్ దొంగతనం,ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ పై కొంతమంది ఆకతాయిలు దౌర్జన్యం చేయడం ఆర్టీసీ వారికి సెక్యూరిటీ లేకపోవడం వల్ల ఆర్టీసీ అధికారులు కాలనీకి రావాల్సిన ఆర్టీసీ సర్వీసులను రద్దు చేయడం జరిగింది అప్పటినుండి స్థానికంగా కాలనీ ప్రజలు ప్రతిరోజు ఉదయాన్నే కూలి పనుల నిమిత్తం ఉద్యోగాల నిమిత్తం వెళ్లేవారు నానా ఇబ్బందులు పడుతున్నారు కొంతమంది ఆటోలలో వెళ్తూ మరి కొంతమంది ఇతర వాహనాల లో వెళ్తూ మరి కొంతమంది ఆటో చార్జీలను తట్టుకోలేక విధి లేని పరిస్థితుల్లో గత్యంతరం లేని పరిస్థితులలో కాలనీ నుండి మెయిన్ రోడ్డు వరకు రెండు కిలోమీటర్లు నడుచుకుంటూతమగమ్యస్థానాలకుచేరుకుంటున్నారు అలాంటి వారి బాధలు చూడలేకనే ఉప్పల్ డిపో ఆర్టీసీ అధికారులతో మాట్లాడి మరలా కాలనీకి ఆర్టీసీ బస్సులు నడిపే విధంగా కృషిచేసి ఆర్టీసీ సర్వీసులను ప్రారంభించడం జరిగింది
కాలనీవాసులు యువకులు మహిళలు ప్రతి ఒక్కరూ ఆర్టీసీ వారికి సహకరించి మరొకసారి మన కాలనీకి ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. కాలనీవాసుల బాధలు గ్రహించి ఆర్టిసి బస్సు సర్వీసులను పునః ప్రారంభం చేసినందుకు కాలనీ మాజీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉల్లెంగుల బలరాములు కు కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీవాసులు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక బాధలు పడుతూ ఉదయం వేళలో రాత్రి వేళలలో బస్సుల సౌకర్యం లేక ఆటోల ఛార్జీలు భరించలేక రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ చాలా ఇబ్బందులు పడ్డాం కాలనీలో ఎంతోమంది నాయకులకు మా బాధలు విన్నవించుకున్నాం,తెలియజేశాం కానీ ఎలాంటి ఫలితం లేకుండా పోయింది మా ఇబ్బందులను గమనించి మరలా కాలనీకి ఆర్టీసీ బస్సు వచ్చే విధంగా చేసిన మా కాలనీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరాం మా బాధలను నిత్యం చూస్తూ మరల కాలనీకి ఉదయం 5 గంటల ఆర్టీసీ బస్సు వచ్చే విధంగా చేసినారు అందుకు ఆయనకు కాలనీవాసులు మహిళలు యువకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోకారం ఆంజనేయులు గౌడ్,ఆరో వార్డు డివిజన్ ప్రెసిడెంట్ హేండిగా. మధు,పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాలకూరి నాగరాజుగౌడ్,ఆర్టీసీ డ్రైవర్ గర్దాస్ వెంకటేశం,ముషి గుంపుల వెంకటేశ్వర్లు,స్థానిక నాయకులు స్వామి విజయ్ కాలనీ ప్రజలు మరియు కాలనీమహిళలుయువకులుతదితరులుపాల్గొన్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్ని నివారణ అవగాహన అవగాహన కల్పించిన అగ్ని మాపక సిబ్బంది

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్: 20
దేవరకొండ పట్టణంలో శనివారం రోజున స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్ని నివారణ అవగాహన కార్యక్రమం అధ్యక్షుడు యన్ విటి సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అగ్ని మాపక సిబ్బంది అగ్ని నివారణ చర్యల గురించి మహిళలకు వివరించడం జరిగినది ,వారితో ప్రత్యేకంగా గ్యాస్ సిలిండర్లు లీకైనప్పుడు ఎలా ఆర్పాలి అనే దానిమీద వారితోనే సిలిండర్ ఆర్పించి చూపించినారు. అనంతరం అధ్యక్షుడు యన్ విటి మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్నట్లు , కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి జోహార్లు అర్పించినారు. వంటగదిలో గాలి వెలుతురు బాగా ఉండేటట్లు చూడాలని, ఐ




ఎస్ ఐ మార్క్ గల ట్యూబ్ ని వాడాలని, ఎల్లవేళలా నీటిని మీ ఇంటిలో నిలువ ఉండేలా చూడండి. గ్యాస్ లీక్ అవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్వు ఆపి వేయండి. అటువంటి సమయంలో ఎలక్ట్రికల్ స్విచ్లు ఆన్ ఆఫ్ చేయవద్దు, ఎల్పిజి వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వు ఆపివేయండి అన్నారు ఇంకా ఎన్నో విషయాలు తెలుసుకోవాలని వాటిని పాటించాలని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, తాళ్ల సురేష్, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, ఆకాష్, రాజ్ కుమార్, అగ్నిమాపక సిబ్బంది యస్ ఎఫ్ ఓరాజు నాయక్, వి సునీల్ వర్మ, కే నిరంజన్, ఎం ముత్యాలు, ఏ పరబ్రహ్మం, జయలక్ష్మి, శ్రీలత, పద్మ ,విజయ, జ్యోతి, సుజాత, నాగమణి, ప్రసన్న, భవాని, సంధ్య, కవిత ,ముత్తమ్మ, లక్ష్మి, బైట్ కంప్యూటర్స్,బిబి ఫాతిమా, షైరిన్, అశ్విని, రవి, కార్తీక్, సాగర్, అజయ్, అశ్విని, మొహమ్మద్ అలీ, అరుణ, గీత, భవాని, సంధ్య ,నజీరా, గణేష్, అఫ్రీద్, దినేష్, అంజి, ధనుష్,పాల్గొన్నారు.

## తొక్కుకుంటూ వచ్చాం? టచ్ చేస్తే బట్టలు ఊడదీసి కొడతాం

### ఇక్కడున్నది జైపాల్ రెడ్డి కాదు రేవంత్ రెడ్డి

జనసముద్రం న్యూస్,
ఏప్రిల్ 20, (మెదక్ )రిపోటర్:
మెదక్ పార్లమెంట్ 1999 నుంచి నేటి వరకు బీఆర్ఎస్ చేతిలో ఉంది, కానీ ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప బీజేపీ బీఆర్ఎస్ లు ఏమీ తేలేరన్నారు. 2014 నుంచి 2024 వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పరిశ్రమలు తెచ్చింద్రా అని ప్రశ్నించారు. మాకు ఓట్లెయండి అని బీజేపీ ,బీఆర్ఎస్ లు అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. దుబ్బాక ను మోడీ ద్వారా ఏమి అభివృద్ధి చేశావో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావ్ చెప్పాలని డిమాండ్ చేశారు.





దుబ్బాక లో ఓడించిన రఘునందన్ రావు మెదక్ లో ఎంపీ అవుతారా, పద్మశాలి ల మీద జీఎస్టీ తెచ్చి బీజేపీ చేనేత పరిశ్రమను దెబ్బతీసిందని ఆరోపించారు. కేంద్రంలో మోడీ పదేండ్లు 20 కోట్ల ఉద్యోగాలు చేస్తామని మోసం చేశారు. రైతులను చంపిన బీజేపీ ని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. నల్లధనాన్ని తెచ్చి పేదల ఖాతాల్లో 15 లక్షలు వేస్తామని వేయలేదని, మోడీ సర్కార్ ను గద్దె దించాలి కోరారు. పేదలకు అండగా నిలిచేది మూడు రంగుల జెండా మాత్రమేనని చెప్పారు. ముదిరాజుల ప్రతిష్ట ను కాపాడుకోవాలని, ముదిరాజ్ బిడ్డ నీలం మధు ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ముదిరాజ్, బిసి లపై ఉందన్నారు.

మల్లన్న సాగర్ ముంపు గ్రామాలను ముంచి వేల కోట్లు సంపాదించిన వ్యక్తి బీఆర్ఎస్ టికెట్ తెచ్చుకున్నాడని, వెంకట్రామిరెడ్డి ఏ ఊరు వ్యక్తి అని మెదక్ ఎంపీ టిక్కెట్ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కు బువ్వ లేనప్పుడు బువ్వ పెట్టింది మదన్ రెడ్డి కానీ టికెట్ ఇవ్వకుండా రైతులకు చెందిన వేల ఎకరాలు భూమిని దౌర్జన్యంగా లాగేసుకున్న వ్యక్తికి టిక్కెట్ ఇస్తారా అని ప్రశ్నించారు. ఢిల్లీలో మోడీ ని చూశాం.. గల్లీ లో కేడి ని చూశాం, 10 ఏండ్లు బీఆర్ఎస్ ,బీజేపీ కి వేశారు.. నేడు బీసీ బిడ్డకు ఓటేయండి కోరారు. మణులు, మాణిక్యాలు అడగడం లేదు పేదింటి బిసి బిడ్డ నీలం మధు ని గెలిపించాలని కోరారు.

## గ్రామాలలో పట్టు సాధించిన కమలం పువ్వు

- బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులుగా మండవ సైదులు...
- బిజెపి వైపు ఓట్ల గాలి..
- పట్టణ ప్రాంతాలలో దూసుకుపోతున్న కాషాయం జెండా..
- మధ్యతరగతి ప్రజలు మొత్తం బిజెపి వైపే..

జనసముద్రం న్యూస్ మొనగాల ఏప్రిల్ 20 మునగాల మండల కేంద్రంలో శనివారం బిజెపి కార్యాలయంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి అతిథిగా బిజెపి మండల పార్టీ కోఆర్డినేటర్ మల్లెబోయిన అంజి యాదవ్ హాజరయ్యారు.తదుపరి కలుకోవ గ్రామానికి చెందిన మండవ సైదులు ను బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.






ఈ సందర్భంగా మండవ సైదులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి గాలి వీస్తుంది అటు మోడీ వేవ్ ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం మీద వ్యతిరేకత. బిఆర్ఎస్ ఓటు బ్యాంకు ఈ మూడు అంశాలు బిజెపికి కలిసి రానున్నాయి అన్నారు.

గ్రామాలలో ఇప్పటికే మోడీ మీద సానుకూలత వ్యక్తమవుతుందని దీనికి తోడు పట్టణాలలో మోడీకే సపోర్ట్ కనిపిస్తుందన్నారు. వచ్చే ఎంపీ ఎన్నికలలో 40 శాతం దాకా ఓట్లు సాధించాలని గణనీయంగా సీట్లు కూడా తెచ్చుకోవాలని బిజెపి పక్క వ్యూహం తో ముందుకు సాగుతుందని తెలిపారు. అలాగే పట్టణాలలో. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి వైకుంఠ ధామాలు. రైతు వేదికలు. వీధిలైట్లు. డంపింగ్ యార్డ్ లు. ఉపాధి హామీ పథకం. ప్రకృతి వనాలు .ఉచిత రేషన్ బియ్యం.హరితహారం మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తున్నారని తెలిపారు. అలాగే బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్. మల్లె బోయిన అంజి యాదవ్ బిజెపి మండల పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి వీరబాబు. ఓ బి సి అధ్యక్షులు మధు.కోటేష్. సత్యం. బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్లకు మాకు మోక్షం

- గత ప్రభుత్వానికి, అధికారులకు మాపై ఉన్న చిన్న చూపుకు ఈ ప్రభుత్వంలోనైనా ఫుల్ స్టాప్ పడేనా...
-ఆశతోఎదురుచూస్తున్న ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులు

బోనకల్, ఖమ్మం జిల్లా
జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 20 :
ఇంకెన్నాళ్లు ఎదురుచూడాలని ఎస్ సి కార్పొరేషన్ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కొండ నాలుకకు మందు వేస్తె ఉన్న నాలుక ఊడి పోయిందన్న చందమున దళిత బంధు మాటున గత ఐదున్నర ఏళ్లుగా ఎస్ సి కార్పొరేషన్ లో ఎంపిక అయిన లబ్ధిదారులకు నిధులు మంజూరి చేయకుండా కాలం సాగదీస్తున్నారు,(2019-2020) నుండి నేటి వరకు నిధులు మంజూరి కాలేదు, జిల్లాలో సింహాభాగమున ఉన్న దళితుల అభ్యున్నతిని భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాలను అమలు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారనిప్రజాసంఘాలుచర్చించుకొం టున్నారు, ఖజానా ఖాళీ సాకుతో సంవత్సరాలు నుండి నిధులు విడుదల చేయకుండా దళిత సమాజాన్ని ఇంకా అభివృద్ధికి దూరం చేస్తున్నారు, దళిత నిరుద్యోగుల పరిస్థితి మరీ దారుణం ప్రభుత్వ బడులలో చదివి కార్పొరేట్ మార్కులతో పోటీ పడలేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం బ్యాక్ లాగ్ పోస్టులైనా భర్తీచేస్తారంటే కొన్ని ఏళ్లుగా భర్తీ చేయడం లేదు, నాయకులు మాటలు కోటలు కడతారు కానీ అమలులో చిత్త శుద్ధి



అవగింజంతైనా లేదు, ఉమ్మడి కుటుంబాలలో నివసించే వారికి ఇల్లు లేవు, రేషన్ కార్డ్స్ లేవు, లోన్స్ లేవు, అంతా లాటరీ సిస్టం అయినా నిధుల లేమి సాకు, దళిత నిరుద్యోగుల ఆశలకు ఆశయాలకు నీళ్ళు జల్లుతున్నారు పాలకులు, అసలే ఇచ్చేది గోరంత ప్రచారం మాత్రం కొండంత, దళితుల పట్ల ఇంత చిన్న చూపు ఎందుకని? ఇంకా ఎన్నాళ్ళు ఈ పాట్లు అని దళిత మేధావులు మౌనరోదన చెందుతున్నారు, దళితులను సామజికంగా, ఆర్థికముగా అభివృద్ధి చేయుటకు ఎస్ సి కార్పొరేషన్ను ఏర్పాటు విదితమే, దీని ప్రధాన ఉద్దేశ్యం దళిత కుటుంబాలను, వ్యక్తులను, సమూహాలను ఆర్థికముగా అభివృద్ధి చేయడం, రుణాలను మంజూరి చేయడం, స్కిల్ డెవలప్మెంట ట్రైనింగ్ కార్యక్రమాలను నిర్వహణ కోసం ఏర్పాటు చేశారు. కానీ అవి సక్రమంగా అమలు కావటం లేదని దళితులలో గుణాత్మక అభివృద్ధి లక్ష్యాలను సాధించటంలో ఎస్ సి కార్పొరేషన్ విమర్శలు ఎదుర్కొంటున్నదని అధికారుల అలసత్వమా ప్రభుత్వ ఉదాశీనత వైఖరా? అర్థం కావట్లేదని వాపోతున్నారు, గత ప్రభుత్వం దళిత బంధు ఆశ చూపించి మీ సేవల్లో ఇంటింటికి సుమారు వెయ్యి ఖర్చు చేయించింది చివరకు ఓట్ల దండకముగా ముగించిన సంగతి విదితమే, ఎస్ సి కార్పొరేషన్ లబ్ధిదారులకు నిధులు మంజూరి చేయకుండా అంతా దళిత బందే అని అర్భాటముతో ప్రకటించి అన్నీ బంధు పెట్టింది, కొత్తగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు సమకూరుస్తుందా లేక మరో దళిత బందు పథకంకు శ్రీకారం చుట్టి ప్రక్కన పెడుతుందా? అని దళితులు చర్చించు కొంటున్నారు, దళితుల్లో చాలామట్టుకు నిరుపేదలే సామాజికముగా ఆర్థికముగా వెనుకబడిన వారే ఆస్తులు లేక ఉద్యోగాలు లేక ఉన్నత చదువులు చదివి ఉపాధి లేక నిరుద్యోగ భృతి కూడా రాక కరువు పనులకు పోతూ కుటుంబాలను పోషించు కొంటూ మౌన వేదనలో కాలం వెళ్ళబుచ్చుతున్న యువతకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు మానవవనరులనుఉత్పదకరంగములోవినియోగించ క పోవడం వలన యువత చెడు వ్యసనాలకు లొనై కుటుంబాలు చిన్నా భిన్నం అవుతున్నాయి, కుటుంబాలకు అండగా ఉండి వృత్తి నైపుణ్యం కలిగిన దళితులు నిరాశలో ఉన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నిధుల మంజూరులో దళిత కుటుంబాల అభివృద్ధిలో చొరవ తీసుకొంటారని ప్రజలు భావిస్తున్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థితానేటి వనిత

(జనసముద్రం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా
గోపాలపురంనియోజకవర్గం ప్రతినిధి)
గోపాలపురం, ఏప్రిల్,20:
రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న గోపాలపురం నియోజకవర్గానికి చెందిన వైయస్సార్సీపి కార్యకర్తలు, అభిమానులను రాష్ట్ర మంత్రి, గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత పరామర్శించారు. శనివారం మంత్రిరాజానగరం,రాజమండ్రిలలోపర్యటించారు. రాజానగరం జివిఎల్ ఆసుపత్రుల్లో నల్లజర్ల మండలం పోతవరం గ్రామానికి చెందిన మిర్యాల రాంబాబునుపరామర్శించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో నల్లజర్ల గ్రామానికి చెందిన కలపాల గణేష్ బాబు ను, సాయి హాస్పిటల్ లో దేవరపల్లి మండలం కురుకురు గ్రామానికి చెందిన పల్లపుఅబ్బులుకుటుంబసభ్యులనుపరామర్శించారు. క్షతగాత్రులను వారి కుటుంబ సభ్యులతో హోం మంత్రి మాట్లాడి ధైర్యం చెప్పారు, వారికి, వారి




కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసానిచ్చారు. సంబంధిత వైద్యం అందిస్తున్న వైద్యాధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు పలు సూచనలు ఇచ్చారు. అలాగే క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ ఉండాలని నాయకులను ఆదేశించారు.

ఈ సందర్భంగా గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత మాట్లాడుతూ. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు నామినేషన్ కార్యక్రమం విజయోత్సవ ర్యాలీగా జరిగి.తిరుగు ప్రయాణంలో కార్యకర్తలు, అభిమానులు ప్రమాదానికి గురయ్యారని తెలిసి తీవ్ర మనస్తాపానికి గురిచేసిందని తెలిపారు. నామినేషన్ ర్యాలీ భారీ సక్సెస్ తో ఆనందంలో ఉన్నప్పటికీ. కార్యకర్తలకు దెబ్బలు తగిలాయన్న సమాచారం బాధ కలిగించిందన్నారు. వైద్యుల సూచనల ప్రకారం క్షతగాత్రులు విశ్రాంతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల, నాయకులు సొసైటీ అధ్యక్షులు కారుమంచి రమేష్, దేవరపల్లిమండలాల నాయకులు, ద్వారకాతిరుమల గ్రామ నాయకులు పి వి బ్రదర్స్ కిరణ్ హేమంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామన్న కల్యాణ కానుక అందచేత

- కళ్యాణ కానుక ,బంగారు తల్లి కానుక అంద జేస్తున్న
- మైనంపల్లి ఎమ్ పి టి సి కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్

జనసముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:20 దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గత 3 సంవత్సరాలుగా ఆడబిడ్డ వివాహ సమయంలో స్థానిక మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ తను సొంతంగా 2016 రూపాయల రామన్న కల్యాణ కానుకను అందిస్తూన్నారు.అదేవిధంగా ఆడబిడ్డ జన్మించిన సమయంలో కూడా రామన్న బంగారు తల్లి కానుక పెరిట 2016 రూపాయలు అందిస్తు న్నారు. మైనంపల్లి గ్రామం బీచ్యతాండ కు చెందిన నేనావత్ వెంకన్న నాయక్ కుమార్తె సంధ్య వివాహం కొర్రతండా కు చెందిన రాజేష్ తో జరిగింది .వీరి వివాహానికి హాజరై 2016 రూపాయల ను అందించారు. ఈకార్యక్రమంలో



మాజీ సర్పంచ్ పాండు నాయక్ .మాజీ వార్డు సభ్యులు శ్రీను నాయక్.గ్రామ పెద్దలు శ్రీకాంత్ జబ్బార్ లాల్.మకట్ లాల్మోతిలాల్.లచ్చు.భీమ్సింగ్.మంగు.కృష్ణ.కుమార్. రమేష్.బద్దు బాలాజీ. వెంకన్న వెంకటి.పత్య.తదితరులు ఉన్నారు

## గత ఎన్నికల్లో ఓటమికి కారణమైన వారే మళ్లీ ఎమ్మెల్యే వినోద్ కి రాంగ్ ఫీడింగ్ !

### వంశి గెలుపుకు కృషి చేస్తున్నట్ట ? ఓటమికి చేస్తున్నట్ట ?



జనసముద్రంబెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 20, అధికారం కోసం అష్ట కష్టాలు పడిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగానే లోక్సభ స్థానాలపై దృష్టి సారించడం తగ్గిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో గత ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వల్ల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి రావడానికిముఖ్యంగా పలు ఉచిత పథకాలు 6 గ్యారంటీలు దోహద పడ్డాయని చెప్పుకోవచ్చు. గెలిచిన ఎమ్మెల్యే అభ్యర్థులుఎంపీ అభ్యర్థులకు పూర్తిస్థాయిలో సహకరించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీలోకి ఇతర పార్టీలోని ముఖ్యమైన నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులను తీసుకోకపోవడం మరికొన్నిచోట్ల పూర్తిస్థాయిలో బి ఆర్ ఎస్ నాయకులను కాంగ్రెస్ లోకి జాయిన్ చేసుకున్నారు. పెద్దపల్లి లోక్సభ పరిధిలో పెద్దపల్లి రామగుండం ధర్మపురి మంచిర్యాల చెన్నూర్ నియోజకవర్గాల్లో ఇప్పటికే భారీగా చేరికలు జరిగాయి. బెల్లంపల్లి నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా పాగా వేద్దామనుకున్నా గడ్డం బ్రదర్స్ కు గత ఎన్నికల్లో వినోద్ కు ఎంతగానో నమ్మినా నాయకులు నట్టేట ముంచారని తెలిసిందే.కాంగ్రెస్ గాలి ముందుగానే పసిగట్టి కాంగ్రెస్లో చేరి విజయం సాధించారు. గడ్డం బ్రదర్స్ తదనంతరం కాకా మనవడు వివేక్ కుమారుడికి సైతం కాంగ్రెస్ ఎంపీ టికెట్ కేటాయించింది. గతంలో ఎంపీగా పనిచేసిన అనుభవం ఉన్న వివేక్ పెద్దపల్లి లోక్సభ పరిధిలో విస్తృతంగా పర్యటనలు చేస్తున్నారు. ఒక బెల్లంపల్లి నియోజకవర్గంలోబిజెపికి భారీమొత్తంలో సానుభూతిపరులు ఉండడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో కి వచ్చేనాయకులను రాకుండా ఎమ్మెల్యే వినోద్ పై ఒత్తిడి చేస్తున్నారు. ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ఇతర పార్టీల నుండి చేరికలు అవసరమని కార్యకర్తలు అంటున్నారు. ఇతర పార్టీలోని ప్రజా ప్రతినిధులు, నాయకులను లోకల్ కాంగ్రెస్ నాయకులు ఎందుకు వద్దంటున్నారో వారికే తెలియాలి, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తున్నారా ఓటమి కోసం పని చేస్తున్నారో వారికే తెలియాలి అని కాంగ్రెస్ కార్యకర్తలు వాపోతున్నారు. జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ సర్పంచులు ఇప్పటికీ న్యూటల్ గానే ఉన్నారు.బెల్లంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే స్పందించకుంటే లోలో పల రహస్యంగా బీజేపీకే మద్దతు తెలిపే అవకాశాలు ఉన్నాయి. దీంతో కాంగ్రెస్ గెలుపుకు గండి పడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జాన్సన్ నాయక్.

జన్నారం జనసముద్రం న్యూస్,మంచిర్యాల జిల్లా : జన్నారం మండలం ఇప్పలపల్లె గ్రామానికి చెందిన తాల్లాపెల్లి రాజేష్ ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందాడు విషయం తెలిసిన బి అర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ శనివారం రోజు మృతుని స్వగ్రామమైన ఇప్పలపల్లి కి వెళ్లి రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించి కొంత ఆర్థిక సాయం అందించారు జాన్సన్ నాయక్ వెంట జన్నారం జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, ఫజల్ ఖాన్, సుల్వ జనార్ధన్, కే ఏ



నరసింహులు, తాళ్లపల్లి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతు మృతి పట్ల సంతాపం తెలిపిన పెన్షనర్లు



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20: డిండి: నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి టింగిరికార్ హనుమంతు (97 )శుక్రవారం మృతి చెందడం జరిగింది.ఫిషరీస్ డిపార్ట్మెంట్లో ఫిషర్మెన్గా 40 సంవత్సరాల పాటు సేవలందించిన హనుమంతు మృతి పట్ల దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ,అంకం చంద్రమౌళి,వనంబుచ్చయ్య,పంగులూరిలింగయ్యసంతాపం వెలిబుచ్చారు.

శనివారం ఉదయం మండల కేంద్రంలోని పెన్షనర్లు మాదాసు రాములు,కాయితీ పర్వత్ రెడ్డి,వంగాల శేఖర్ రెడ్డి హనుమంతు మృతదేహాన్ని సందర్శించి పార్థివ దేహానికి పూలమాలవేసి ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపి,కుటుంబసభ్యులను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంట్ల బి ఆర్ ఎస్ పార్టీకి మరో షాక్

- కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్న గ్యారంటిలకు ఆకర్షితులై
- కాంగ్రెస్ లోచేరుతున్న బి ఆర్ ఎస్ నాయకులు

జనసముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:20 కొండమల్లేపల్లి మండల కేంద్రంలో చింతకుంట్ల గ్రామం లోబి ఆర్ ఎస్ పార్టీ విడిచి కాంగ్రెస్ లో చేరిక ముఖ్య నాయకుడు దేవరకొండ ఎమ్ ఎల్ ఏ బాలునాయక్ ఆదేశాల మేరకు వారిని టి పి సి సి సభ్యులు & పి ఎ సి ఎస్. చెర్మెన్ డా: దుదీపాలా వేణుధర్ రెడ్డి వారిని కండువా కప్పికాంగ్రెస్ పార్టీ లోకి చేర్చు కోవడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పాలనలోనే పేదోడికి న్యాయం జరుగుతుందని విశ్వసించి శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో మూకుమ్మడిగా బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన చింతకుంట్ల గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు పంగ శంకర్,దాసరి రామకృష్ణ , సక్కని వెంకటేష్,గుండాల కొండల్,పంగ నగేష్,వారిని డా: దుదీపాలా వేణుధర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి చేర్పించడం జరిగింది వారితో మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ, శ్రీను మాజీ సర్పంచ్



వెంకటయ్య, చిన్న అర్వర్లపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, కొండమల్లేపల్లి మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కంభంపాటి వెంకటమ్మ, యూత్ కాంగ్రెస్ దేవరకొండ అసెంబ్లీ సెక్రటరీ యేకుల అంబేద్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మొయిన్ పాషా,దాసరి అనిల్, ప్రసాద్ గ్రామస్తులు యేకుల వినోద్, కావటిబిచ్చయ్య,మదర్,ఎదులబుచ్చయ్య,పందిసాయిలు, గ్రామం ప్రజలు పాల్గొనడం జరిగింది.